VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : ఆదివారం 06.09.2026

సంపుటి : 09 సంచిక : 88 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



## రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఉదయం 10గంటలకు ప్రారంభం
- 4 లేదా 5 రోజుల పాటు సభసమరం

హైదరాబాద్, 5 సెప్టెంబర్ 2026 (వెలుతురు) :

## నకిరేకల్‌లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం



- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభం – విద్య, వైద్యం, విద్యుత్, రహదారుల రంగాల్లో పలు పనులకు శంకుస్థాపనలు



**నకిరేకల్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, బీర్ల ఐలయ్యతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.నకిరేకల్‌లో రూ.32 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రిని సీఎం ప్రారంభించారు. అలాగే నియోజకవర్గంలో రూ.9.85 కోట్లతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీజీపీఎస్) భవనానికి శంకుస్థాపన చేశారు.నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్'కు శంకుస్థాపన చేశారు. మునిపంపుల గ్రామంలో రూ.3.62 కోట్లతో చేపట్టనున్న 1×5 MVA పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (PTR), 33/11 కేవీ సబ్‌స్టేషన్, 33 KV, 11 కేవీ విద్యుత్ లైన్లు, కంట్రోల్ రూమ్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన జరిగింది.కేతేపల్లి మండలం గుడివాడలో రూ.2.74 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. నకిరేకల్ మండలంలో రూ.20 కోట్లతో నిర్మించనున్న సమీకృత మండల స్థాయి కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.45.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారి అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. నకిరేకల్–గురజాల రోడ్డు నుంచి బైరౌనిబండ వరకు, బైరౌనిబండ నుంచి అమ్మనబోలు–రామాంజాపూర్ రోడ్డు వరకు రహదారి నిర్మాణం, అలాగే అమ్మనబోలు–రామాంజాపూర్ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు ఇందులో ఉన్నాయి. నకిరేకల్‌లో రూ.1.10 కోట్లతో నిర్మించనున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భవనానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

▶ మిగతా 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

- కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు దొందూ దొందేనని, ఆ రెండు పార్టీల పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా సర్వనాశనమైందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీచర్స్ డే రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పచ్చి అబద్ధాలు మాడుతూ, దొంగ హామీలు, మొసలి కన్నీళ్లతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు.

**ఉపాధ్యాయులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం**

డీఏలు, పీఆర్సీ, పెండింగ్ బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉపాధ్యాయులను వేధిస్తున్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ కాదా అని బండి సంజయ్ నిలదీశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాక ఉన్నత చదువులు ఆపేస్తున్న పేద విద్యార్థుల కన్నీళ్లకు ఈ రెండు పార్టీలే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 32 నెలల్లోనే రూ. 3 లక్షల కోట్ల అప్పు చేసిందన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పాఠశాలలను మూసివేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన పాపం ఈ రెండు పార్టీల దేనని దుయ్యబట్టారు.

## 22A భూదోపిడీపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మహా దీక్ష!

- రేట్ ఆఫ్ ప్రాపర్టీ'గా మారిన ఆస్తి హక్కు..



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద 'భూ భారతి' మరియు 22A నిషేధిత భూముల అంశంపై బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా దీక్షలో ఆ పార్టీ శాసనసభా పక్ష (బీజేఎల్పీ) నేత అల్లేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని, రెవెన్యూ శాఖ ఒక వ్యాపార సంస్థగా తయారైందని ఆయన మండిపడ్డారు.

## రూ.18,250 కోట్ల ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ప్రణాళిక




- లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలి: మంత్రి ఉత్తమ్ ఆదేశం
- వానాకాలంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు తెలంగాణ సన్నద్ధం
- అక్టోబర్ 1 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 8,283 కొనుగోలు కేంద్రాలు
- దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌పై అధ్యయనం అనంతరం ఏడు సన్న రకాల ఎంపిక
- తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ ఎగుమతి మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:

## చేయూత కొత్త పెన్షన్ల మంజూరుకు క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా వెరిఫికేషన్
- ఈ నెల 25 లోపు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి
- అర్హులైన లబ్ధిదారుల జాబితా కలెక్టర్లకు చేరాలి
- చేయూత కొత్త పెన్షన్లపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ



- దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:

## జపాన్, జర్మనీలతో భాగస్వామ్యాలు.. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు

- జర్మనీలో ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న టామ్‌కామ్ భాగస్వామ్యం జపాన్‌కూ విస్తరణ
- జపాన్‌లో ఇంజనీర్లు, ఐటీఐ విద్యార్థులు, నర్సులు, డ్రైవర్లకు భారీ డిమాండ్
- సెమీకండక్టర్లు, రోబోటిక్స్, డిఫెన్స్, ఆటోమేషన్ వంటి భవిష్యత్



రంగాలకు అనుగుణంగా కొత్త కరిక్యులమ్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- ప్రజా పాలనలో వెయ్యి రోజుల ప్రగతిని వివరిస్తూ.. బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ.. నేడే ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా
- మహా ధర్నా సన్నాహక



సమావేశంలో ఇంచార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 5:

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

- రూ.70 వేల కోట్ల పెట్టుబడి – 7 వేల మందికి ఉద్యోగాలు
- TCS–HyperVault ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:

## కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- సెక్యూరిటీ, శానిటేషన్, హౌస్‌కీపింగ్ సిబ్బందికి న్యాయం చేయాలి: సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వివిధ సంస్థల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్, హౌస్‌కీపింగ్ సిబ్బందికి న్యాయం జరిగేలా కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ డి. జాదవ్, వైస్ చైర్మన్ మురారి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా సెక్యూరిటీ సిబ్బంది, సుమారు మూడు లక్షల మంది హౌస్‌కీపింగ్, శానిటేషన్ కార్మికులు పనిచేస్తున్నారని, కనీస వేతన చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల లక్షలాది మంది తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు.చట్టప్రకారం అర్హత ఉన్న సిబ్బందికి నిర్ణయించిన కనీస వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు రక్షణ కల్పించే చట్టాలను సమర్థవంతంగా అమలు చేయకుండా, వారికి ఇబ్బందులు కలిగించే నిబంధనలను అమలు చేయాలని ఒత్తిడి చేయడం సరికాదని పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బంది రోజుకు 12 గంటలకు పైగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారి వేతనాలు, పని పరిస్థితుల విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదని అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కష్టాలను, గుర్తింపు లేని ఏజెన్సీల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం లభించలేదని వారు




తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం లక్షలాది కార్మిక కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కనీస వేతన చట్టం అమలుపై సంబంధిత శాఖలు, ప్రధాన సెక్యూరిటీ ఏజెన్సీలు, అసోసియేషన్లకు స్పష్టమైన ఆదేశాలు, నోటీసులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే అసోసియేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని, నిబంధనలు పాటించని సంస్థలు, ఏజెన్సీలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దినేష్, ట్రెజరర్ నాగరాజు పాల్గొన్నారు.

## 22-ఏ భూముల సమస్యపై 'చలో ఇందిరాపార్క్'లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

- రైతుల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి – ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:**

22-ఏ భూముల జాబితా నుంచి రైతుల భూములను తొలగించి, వారికి పూర్తిస్థాయి హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో బీజేపీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన 'చలో ఇందిరాపార్క్' కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. 22-ఏ భూముల సమస్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల భూములను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు తదితర అంశాల్లో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపా



రు.రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములకు సంపూర్ణ హక్కులు కల్పించే వరకు బీజేపీ తరపున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమస్యను ఇక్కడితో వదిలిపెట్టేది లేదని, ఎల్లుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కూడా 22-ఏ భూముల సమస్యపై బీజేపీ ఎమ్మెల్యేలం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ప్రభుత్వాన్ని ప్రశ్నించి రైతుల తరపున బలంగా మా వాణిని వినిపిస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు అసెంబ్లీ వేదికగా కూడా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.రైతుల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, కి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టానికి తెరలేవబోతోంది. ఈనెల 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఒకవైపు ప్రతిపక్షాల వ్యూహాలు, మరోవైపు అధికార పక్షం కౌంటర్లతో సభలో వాడివేడి చర్చలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో చట్టసభల్లో యువత ప్రాతినిధ్యంపై రేవంత్ సర్కార్ తీసుకోబోయే ఒక చరిత్రాత్మక నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారబోతోందనే వాదన వినవస్తోంది. తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ సెక్రటరీ తిరుపతి ఇప్పటికే నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తొలిరోజు స్పీకర్ నేతృత్వంలో జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ... BAC సమావేశంలో సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. సభలో ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశానికి దీటుగా సమాధానం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా డిసైడ్ అయ్యారు. ఇటీవల అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమావేశంలో సీఎం ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. మరోసారి అధికార పార్టీ సభ్యులతో సమావేశం నిర్వహించే ఛాన్స్ ఉంది. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను తిప్పికొట్టడమే కాకుండా, ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభకు ఎమ్మెల్యేలంతా తప్పనిసరిగా హాజరై, సబ్జెక్ట్‌తో మాట్లాడాలని సీఎం క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో, సభలో ఎండగట్టేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు సైతం వ్యూహాలు రచిస్తున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సెప్టెంబర్ 6న ఎర్రవెల్లి నివాసంలో పార్టీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో సంయుక్త సమావేశం నిర్వహించనున్నారు. రుణమాఫీ, ధరణి, శాంతిభద్రతలు, ల్యాండ్ ఇష్యూస్ లాంటి అంశాలపై ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు విపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఇదిలా ఉంటే ... ఈసారి సమావేశాల్లో అందరి దృష్టిని ఆకర్షించబోయే అంశం ఒక చరిత్రాత్మక తీర్మానం ఉంటుందని అధికార పార్టీ చెబుతోంది. చట్టసభల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయస్సును ప్రస్తుతమున్న 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలనే ప్రతిపాదనపై రేవంత్ సర్కార్ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయబోతోంది.జెన్ జీ ఇటీవల ఢిల్లీలో ఉద్యమం చేపట్టడం.. ఏకంగా కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో యువతకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యతను ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. ఈ నిర్ణయం గనుక అమల్లోకి వస్తే దేశ రాజకీ యాల్లో యువత పాత్ర మరింత కీలకం కానుంది. అందుకే ఈ తీర్మానంపై దేశవ్యాప్తంగా ఇప్పుడు ఆసక్తి నెలకొంది. మొత్తానికి ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న ఈ వర్షాకాల సమావేశాలు తెలంగాణ రాజకీ యాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. చట్టసభల్లో 21 ఏళ్లకే పోటీ చేసే చారిత్రా త్మక తీర్మానంతో పాటు, ప్రజా సమస్యలపై ఇరుపక్షాల మధ్య జరగబోయే యుద్ధం ఎలా ఉండబోతోందో చూడాలి. సోమవారం నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎంతో ఉత్కంఠ రేపుతున్నాయి. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేసే 21 ఏళ్ల వయస్సు తీర్మానంతో పాటు, ప్రతిపక్షాల విమర్శలకు రేవంత్ సర్కార్ ఎలాంటి కౌంటర్లు ఇవ్వబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## చేయూత కొత్త పెన్షన్ల మంజూరుకు క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:**

చేయూత సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రారంభించింది. దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నప్పటికీ, పెన్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలన ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తొలి దశలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లు మంజూరు చేసేలా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. దరఖాస్తుదారుల అర్హతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల స్థాయి అధికారులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ స్థాయి అధికారులు ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొంటారు.క్షేత్రస్థాయి పరిశీలన కోసం ప్రత్యేకంగా చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్ ను రూపొందించారు. నియమిత అధికారులు దరఖాస్తుదారుల వివరాలు, పత్రాలు, అర్హత ప్రమాణాలను పరిశీలించి తమ వెరిఫికేషన్ నివేదికను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతి దరఖాస్తుదారుడి సామాజిక, ఆర్థిక పరిస్థితి, నివాస స్థితి, పెన్షన్ కేటగిరీ, పథకానికి సంబంధించిన ఇతర అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాలు సమర్పించకపోతే, అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలను సంబంధిత అధికారి సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అర్హతను నిర్ధారించుకుని తమ వెరిఫికేషన్ నివేదికను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెల 25 లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు సంబంధిత డీఆర్ డీఓ లకు పంపుతారు. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ అనంతరం అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత అధికారులు పరిశీలించి జిల్లా స్థాయికి పంపిస్తారు. అనంతరం తుది అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ ఆమోదిస్తారు.జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత సంబంధిత మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు చేయూత కొత్త పెన్షన్లకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేసి, నిర్దేశిత విధానం ప్రకారం లబ్ధిదారులకు అందజేయనున్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే: కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు

**కరీంనగర్‌లో కేటీఆర్ 'యువ సమర భేరీ' అట్టర్ ఫ్లాప్**



కరీంనగర్‌లో కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' సభ అట్టర్ ఫ్లాప్ అయిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఆ సభలో కేటీఆర్ ఇచ్చిన సందేశం ఏంటని ప్రశ్నించారు. "నేనెప్పుడూ డ్రగ్స్ తీసుకోలేదు... మీరు కూడా డ్రగ్స్ తీసుకోకండి" అని జెన్-జీ (Gen-Z) యువతకు చెప్పే దమ్ము కేటీఆర్‌కు ఉందా అని నిలదీశారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు నేనే కారణమని అంబేద్కర్ గ్రౌండ్స్‌లో కేటీఆర్ ముక్కు నేలకు రాయాల్సి ఉండేనని, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, స్కీమ్‌లు ఎత్తివేసిన పాపానికి వేదికపై చెంపలేసుకోవాల్సి ఉండేనని అన్నారు. పేపర్ లీకేజీల పాపం నాదేనని చేసిన తప్పుకు సమర భేరీలో తల వంచాల్సిందిపోయి ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు గుంజీలు తీయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించనందుకు కరీంనగర్ యువతకు క్షమాపణ చెప్పే సోయి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 317 జీవో పేరుతో ఉద్యోగాలు పొందిన కుటుంబాలను దూరం చేసినందుకు కంటతడి పెట్టాల్సిందిపోయి నీతులు చెబుతున్నారా అని ప్రశ్నించారు. సమర భేరీ కాదు కదా, పొర్లు దండాల సభ పెట్టినా బీఆర్ఎస్‌ను యువత ఎప్పటికీ క్షమించబోదని స్పష్టం చేశారు.

### కరీంనగర్ అభివృద్ధిపై సవాల్

కరీంనగర్ కోసం తాను చేసిన పోరాటాలు, తెచ్చిన నిధుల గురించి ప్రజలందరికీ తెలుసని బండి సంజయ్ గుర్తుచేశారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ. 22 వేల కోట్లకు పైగా నిధులు తెచ్చానని, మేయర్ పదవిని బీజేపీకి అప్పగించినప్పటికీ కరీంనగర్ మున్సిపాలిటీకి రూ. 840 కోట్లు తెచ్చానని వెల్లడించారు. మరి సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కేటీఆర్ నయాపైసా అయినా తెచ్చారా అని నిలదీశారు. కరీంనగర్‌లో కేటీఆర్ ఘనంగా చెప్పుకున్న ఐటీ హబ్‌లో ప్రస్తుతం తొండలు గుడ్లు పెడుతున్నాయని ఎద్దేవా చేశారు.

## జపాన్, జర్మనీలతో భాగస్వామ్యాలు.. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:**

తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జర్మనీతో విజయవంతంగా కొనసాగుతున్న భాగస్వామ్య అనుభవంతో.. ఇప్పుడు జపాన్‌లోనూ తెలంగాణ యువతకు అందుబాటులో ఉన్న విస్తృత ఉద్యోగ, విద్య, సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.తెలంగాణ యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇచ్చి, జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని టామ్‌కామ్ ద్వారా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక నైపుణ్యాలను అందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నామని చెప్పారు. జపాన్‌లో తమ పర్యటన సందర్భంగా అక్కడి ప్రభుత్వాలు, పరిశ్రమలు, సంస్థలతో జరిపిన చర్చల ద్వారా విదేశీ ఉపాధికి అవసరమైన నైపుణ్యాలు, భాష, పని సంస్కృతి, పరిశ్రమల అంచనాలపై మంచి అనుభవం లభించిందన్నారు. "జర్మనీతో మాకు వచ్చిన అనుభవాన్ని ఇప్పుడు జపాన్‌కు విస్తరిస్తున్నాం" అని మంత్రి అన్నారు.జర్మనీతో పాటు జపాన్‌లోనూ తెలంగాణ యువతకు పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించడంతో జపాన్ పర్యటన చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సూచన మేరకు చేపట్టిన పర్యటనలో ప్రభుత్వ అధికారులు, టామ్‌కామ్ ప్రతినిధులతో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో టాపర్‌గా నిలిచిన విద్యార్థి, ప్రిన్సిపల్‌ను కూడా ప్రతినిధి బృందంలో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. "విద్యార్థులు, ప్రిన్సిపల్స్‌కు నేరుగా అంతర్జాతీయ అనుభవం కల్పిస్తే.. వారు తిరిగి వచ్చి మన విద్యార్థులు, లెక్చరర్లకు ఆ అనుభవాన్ని అందించగలుగుతారు" అని మంత్రి వివరించారు. జర్మనీలో మాదిరిగానే జపాన్‌లోనూ వృద్ధుల జనాభా పెరుగుతుండటంతో అనేక రంగాల్లో మానవ వనరుల కొరత ఉందని మంత్రి తెలిపారు. దీంతో ఇంజినీర్లు, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులు, నర్సులు, డ్రైవర్లు తదితరులకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు.జపాన్‌లో బస్ డ్రైవర్లకు కూడా భారీ డిమాండ్ ఉందని, సుమారు 10 వేల మంది డ్రైవర్ల అవసరం ఉన్నట్లు తమ పర్యటనలో వెల్లడైందని తెలిపారు. డ్రైవింగ్ నైపుణ్యాలతో పాటు జపనీస్ భాష, అక్కడి పని సంస్కృతిపై శిక్షణ ఇచ్చి తెలంగాణ యువతను ఈ అవకాశాలకు సిద్ధం చేస్తామని చెప్పారు.జపాన్‌లోని యూనివర్సిటీలను సందర్శించినప్పుడు యూనివర్సిటీ–ఇండస్ట్రీ అనుసంధానం తమను ఎంతో ఆకట్టుకుందని మంత్రి తెలిపారు. పరిశ్రమల అవసరాలు ఏమిటి? ఎలాంటి నైపుణ్యాలు కావాలి? ఎలాంటి పరిశోధన అవసరం? వంటి అంశాలను యూనివర్సిటీ స్థాయిలోనే పరిశ్రమలతో చర్చించి, విద్యార్థులను అందుకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. "యూనివర్సిటీ స్థాయి నుంచే విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేస్తే.. హైటెక్ ఉద్యోగాల్లో వారు మరింత సులభంగా రాణించగలుగుతారు" అని మంత్రి అన్నారు. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భాగస్వామ్యంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల పరస్పర మార్పిడి, ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్, పరిశోధన, అధునాతన తయారీ, ఏఐ, ఎలక్ట్రానిక్స్, ఆటోమేషన్, ఆధునిక సాంకేతిక రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చించినట్లు చెప్పారు. భారత్ నుంచి మరింత మంది విద్యార్థులు జపాన్‌కు వస్తే వారికి శిక్షణ, విద్య, పరిశోధనకు సహకరించేందుకు జపాన్ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు, రోబోటిక్స్, ఆటోమేషన్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణలోనూ డిఫెన్స్ రంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు."ప్రస్తుత కరిక్యులమ్ కొనసాగుతూనే ఉంటుంది. దాంతో పాటు భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన కొత్త నైపుణ్యాలను కూడా పరిచయం చేస్తాం. విద్యార్థులు తమకు అవసరమైన కోర్సులను ఎంచుకునే అవకాశం ఉంటుంది" అని మంత్రి స్పష్టం చేశారు.అధిక వేతనాలు పొందాలంటే ఆధునిక స్కిల్ సెట్స్ అవసరమని, అందుకోసమే కొత్త కరిక్యులమ్‌లను రూపొందిస్తున్నామని చెప్పారు. విదేశాలకు వెళ్లే యువతకు కేవలం సాంకేతిక నైపుణ్యాలు సరిపోవని, భాష, సంస్కృతి, పని విధానం, సమయపాలన, వర్క్‌ప్లేస్ డిసిప్లిన్‌పై కూడా అవగాహన అవసరమని మంత్రి తెలిపారు.జపాన్‌లో పంక్చువాలిటీ, ప్రెసిషన్ వర్క్‌కు అత్యంత ప్రాధాన్యం ఇస్తారని, అక్కడి పని సంస్కృతిని కూడా తెలంగాణ యువతకు ముందుగానే పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. "ఇక్కడే భాష, కల్చర్, వర్క్‌ప్లేస్ ఓరియంటేషన్ నేర్పిస్తే.. యువత విదేశాలకు వెళ్లిన తర్వాత అక్కడి వాతావరణానికి త్వరగా అలవాటు పడుతుంది. వారు విజయవంతంగా పనిచేస్తే మరింత మంది తెలంగాణ యువతకు అవకాశాలు వస్తాయి" అని చెప్పారు. విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసే ఫ్లై-బై-నైట్ ఏజెన్సీల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ఉద్యోగాల పేరుతో విదేశాలకు తీసుకెళ్లి విమానాశ్రయాల్లోనే వదిలేసిన ఘటనలు జరుగుతున్నాయని, ఇలాంటి మోసాలకు అడ్డుకట్ట వేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని టామ్‌కామ్ ద్వారా ప్రభుత్వ స్థాయిలోనే విదేశీ ప్రభుత్వాలు, యూనివర్సిటీలు, కంపెనీలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి యువతకు సురక్షితమైన మార్గంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.టామ్‌కామ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.90 కోట్లు కేటాయించిందని, ఈ నిధులను విదేశీ ఉపాధికి అవసరమైన శిక్షణ, భాష, కల్చర్ ఓరియంటేషన్, వీసా, పాస్‌పోర్ట్ తదితర సహాయక చర్యలకు వినియోగిస్తున్నామని చెప్పారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేశామని మంత్రి తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో ఆధునిక సీఎన్‌సీ మెషిన్లు, రోబోటిక్స్, ఆటోమేషన్ తదితర సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడున్న 65 ఏటీసీలతో పాటు అదనంగా 54 ఏటీసీలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. విద్యార్థులకు కొత్త స్కిల్ సెట్స్ అందించడంతో పాటు శిక్షణ కాలంలో రూ.2,000 స్టైపెండ్ అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. "ప్రస్తుత విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసి ఇప్పటికే భరోసా ఇచ్చాం. అవసరమైన అంశాలపై కమిటీ చర్చిస్తోంది. కమిటీ నివేదికల ఆధారంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు. పాలిటెక్నిక్‌లలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రస్తుత సర్వీస్ కండిషన్స్, ఉద్యోగ భద్రత, ప్రమోషన్ల విషయంలో ఎలాంటి మార్పు ఉండదని తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాలల భూములను ప్రభుత్వం విక్రయించేందుకు అప్‌గ్రేడేషన్ పేరుతో చర్యలు చేపడుతోందన్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. "పాలిటెక్నిక్ భూములు అమ్మాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా లేదు. ఇది పూర్తిగా దుష్ప్రచారం. విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో అపోహలు సృష్టించేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు" అని అన్నారు. కొత్త అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల కోసం ప్రభుత్వం స్వయంగా 250 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించిందని, అలాంటప్పుడు ఉన్న పాలిటెక్నిక్ భూములను విక్రయిస్తుందని ఎలా చెబుతారని ప్రశ్నించారు.పీఎం సేతు కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు నాలుగు క్లస్టర్లు లభించడం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముందస్తు కృషికి నిదర్శనమని మంత్రి తెలిపారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సుమారు రూ.40 కోట్ల స్పాన్సర్‌షిప్, కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి ఈ క్లస్టర్లను ఆధునిక స్థాయికి తీసుకెళ్లే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జపాన్‌లోని సటాకే కార్పొరేషన్‌ను సందర్శించిన సందర్భంగా ఆధునిక రైస్ ప్రాసెసింగ్ టెక్నాలజీని పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. వరి ఎండబెట్టడం, నిల్వ, మిల్లింగ్, సార్టింగ్, నాణ్యత పెంపు తదితర సాంకేతికతలను తెలంగాణకు తీసుకురావడంపై చర్చలు జరిపామని చెప్పారు. .తెలంగాణ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై వాస్తవాలను ప్రజలకు చేరవేయాలని మంత్రి మీడియా ప్రతినిధులను కోరారు. "ఐటీఐలు, పాలిటెక్నిక్‌లను అమ్మే ఆలోచన ప్రభుత్వానికి లేదు. స్కిల్ సెట్స్, టెక్నాలజీ, పారిశ్రామిక ప్రమాణాలను తెలంగా ణకు తీసుకురావడం ద్వారా రాష్ట్ర యువతను అంతర్జాతీయకు సిద్ధం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ (AI) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు.హైపర్ వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది.అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు.దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది.ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు.ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు.తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి.పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్–న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

## నకిరేకల్‌లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం

**కాంగ్రెస్‌కు నల్గొండ కంచుకోట: సీఎం**

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ప్రజలు మరోసారి నిరూపించారని అన్నారు. నకిరేకల్‌లో భారీగా తరలివచ్చిన ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పార్టీకి తమ మద్దతును చాటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గత ప్రభుత్వ పదేళ్ల పాలనతో బేరీజు వేసుకోవాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయకుండా మరింత విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.

### రైతులకు పెద్దపీట

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. 25.35 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, 32 నెలల్లో రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని తెలిపారు. వరి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామని చెప్పారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని, రైతు కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

### మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.హైటెక్ సిటీ సమీపంలో మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫాంల కుట్టు, అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ వంటి అవకాశాలను మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని చెప్పారు.

### యువతకు ఉద్యోగ అవకాశాలు

తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగ యువత కీలక పాత్ర పోషించిందని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పాలనలో ప్రశ్న పత్రాల లీకేజీలతో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాట మాడారని ఆరోపించారు. నూతన రేషన్ కార్డుల ద్వారా 3.48 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, 50 లక్షల ఇళ్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తారని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వస్తానని, కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో పది సంవత్సరాలు కొనసాగుతుందని, 2024 నుంచి 2034 వరకు రెండుసార్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని సీఎం అన్నారు. ప్రతిపక్ష నేతలు విమర్శలకు పరిమితం కాకుండా అసెంబ్లీకి వచ్చి చర్చకు సిద్ధం కావాలని సవాల్ చేశారు.

# మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్‌కు నూతన జవసత్వాలు

- రెండేళ్లలో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పటిష్ఠం చేసిన సమర్థ నాయకత్వం

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారు రెండు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాజీవితం లో కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, కార్యకర్తలకు అంకితభావంతో పనిచేసిన శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారి రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఒక కరాటే మాస్టర్‌గా ప్రారంభమైన ఆయన ప్రయాణం ప్రజాసేవ, పార్టీ సేవ, సామాజిక న్యాయం దిశగా సాగుతూ, నేడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించే స్థాయికి ఎదిగింది. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, నాయ కులు–కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రభు త్వం–పార్టీ మధ్య వారధిగా పనిచేయడం, కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అనేక కీలక కార్యక్రమాలను ఆయన విజయ వంతంగా ముందుకు తీసుకెళ్లారు.

**క్లిష్ట పరిస్థితుల్లో స్మార్ట్ నాయకత్వం – ట్రబుల్ షూటర్‌గా ప్రత్యేక ముద్ర**

శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో ప్రత్యే కంగా కనిపించే అంశం ఆయన సమయస్ఫూర్తి, చాక చక్యం, రాజకీయ పరిణతి, సమస్య పరిష్కార సామర్థ్యం. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో గానీ, ప్రభుత్వ వ్యవహారాల్లో గానీ, పార్టీ అంతర్గతంగా గానీ, ప్రతిపక్షాల నుంచి రాజకీయ సవాళ్లు ఎదురైన సందర్భాల్లో గానీ సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత. ఏదైనా క్లిష్టమైన అంశం తలెత్తినప్పుడు వెంటనే ఏఐసీసీ నాయకత్వంతో సంప్రదింపులు జరుపుతూ, రాష్ట్రంలోని సీనియర్ నాయకులు, జూనియర్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషించడం ఆయన నాయకత్వ శైలిలోని ప్రత్యేకత. ప్రతి ఒక్కరి అభిప్రాయాలను గౌరవిస్తూ, అందరినీ కలుపుకుని పార్టీ ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగడం ద్వారా ఆయన ఏఐసీసీ నాయకత్వం నుంచి కూడా నమ్మకం, ప్రశంసలు పొందిన సమన్వయ నాయకుడిగా గుర్తింపు పొందారు. క్లిష్ట పరిస్థితుల్లో ఆవేశానికి లోనుకాకుండా ప్రశాంతంగా, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ పార్టీ–ప్రభుత్వం–ఏఐసీసీ నాయకత్వం–రాష్ట్ర నాయకులు–కార్య కర్తల మధ్య బలమైన వారధిగా, సమస్యలను పరిష్క రించే సమర్థ నాయకుడిగా శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారు తనదైన ముద్ర వేశారు. అందుకే పార్టీ వర్గాల్లో ఆయనకు "ట్రబుల్ షూటర్"గా ప్రత్యేక గుర్తింపు లభించింది.

**జై బాపూ–జై భీమ్ నుంచి జనహిత పాదయాత్ర వరకు**

పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం "జై బాపూ–జై భీమ్", జనహిత పాదయాత్ర వంటి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమ సందేశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నుంచి వచ్చిన విశేష స్పందన ఆయన ప్రజా సంబంధాల బలాన్ని, కార్యకర్తలను కదిలించే నాయకత్వ సామర్థ్యాన్ని చాటింది. సంఘటన్ సృజన్ అభియాన్‌తో సంస్థాగత బలోపేతం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడంలో సంఘటన్ సృజన్ అభియాన్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం నుంచి ప్రారంభించి జిల్లా, మండల, మున్సిపల్, డివిజన్ స్థాయిలలో పార్టీ అధ్యక్షులు మరియు కమిటీల ఏర్పాటు వరకు సంస్థాగత ప్రక్రియను క్రమబద్ధంగా ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రతి జిల్లాలో పార్టీ వ్యవస్థను మరింత చురుకుగా మార్చేందుకు PAC కమిటీల ఏర్పాటు కూడా ఒక ముఖ్యమైన ముందడుగు. బాధ్యతలు పొందిన నాయకులకు స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేసి, వారిని ప్రోత్సహించడం ద్వారా పార్టీ బాధ్యతలను స్వీకరించిన నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.

**వికారాబాద్ శిక్షణా శిబిరం – ఒక ప్రత్యేక మైలురాయి**

తెలంగాణలోని అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు వికారాబాద్‌లో ఒకే వేదికపై ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం పీసీసీ నాయకత్వంలోని సంస్థాగత దూరదృష్టికి నిదర్శనం.ఈ కార్యక్రమానికి లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ ఆశాజ్యోతి, భావి భారత ప్రధానమంత్రి శ్రీ రాహుల్ గాంధీ గారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రులు, ఏఐసీసీ నాయకులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పీసీసీ అధ్యక్షుల సమన్వయ సామర్థ్యానికి నిదర్శనం.

**గ్రామం నుంచి జిల్లా వరకు కాంగ్రెస్‌కు కొత్త బలం**

శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం గ్రామం–మండలం–మున్సిపాలిటీ–డివిజన్–జిల్లా స్థాయిల వరకు విస్తరించింది. అన్ని జిల్లాలు, మండలాల నాయకులతో నిరంతరం సమ న్వయం చేస్తూ, ప్రతి స్థాయిలో పార్టీ కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ యం త్రాంగానికి కొత్త ఉత్తేజాన్ని నింపారు.పార్టీని కేవలం హైదరాబా ద్‌కు పరిమితం చేయకుండా గ్రామస్థాయి కార్యకర్త నుంచి జిల్లా స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరినీ పార్టీ వ్యవస్థలో భాగస్వాములను చేయడం ఆయన నాయకత్వంలోని ముఖ్యమైన విజయంగా చెప్పవచ్చు.

**సామాజిక న్యాయానికి పెద్దపీట**

SC, ST, BC, మైనారిటీలు, కోయా తదితర బడుగు, బలహీన వర్గాలతో పాటు సమాజం లోని వెనుకబడిన వర్గాలకు రాజకీ య ప్రాతినిధ్యం కల్పించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు.ప్రత్యేకంగా బీసీ కులగణన వంటి సామాజిక న్యాయ అంశా లకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ విధానాన్ని ప్రజ ల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.

**ప్రభుత్వం–పార్టీ మధ్య బలమైన వారధి**

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను పార్టీ శ్రేణుల ద్వారా ప్రజల్లోకి తీసు కెళ్లడంలో శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారు సమర్థవంతమైన సమన్వయకర్తగా వ్యవహ రించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలతో అనుసంధానం చేస్తూ, ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడం, కార్యకర్తలకు అవగాహన కల్పించడం, కార్యకర్తల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఎన్నికల విజయాల్లో నాయకత్వ ముద్ర సంస్థాగత బలోపేతంతో పాటు ఎన్నికల విజయాలపైనా శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారు ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన నాయకత్వంలో జూబ్లీహిల్స్ విజయం, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలు, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో విజ యం వంటి ఫలితాలు పార్టీ శ్రేణుల్లో నూ తన ఉత్సాహాన్ని నింపాయి. పంచాయతీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌కు బలమైన పునాదులు ఏర్పడేలా కృషి చేశారు.

**SIR ప్రక్రియలో సమర్థ సమన్వయం**

ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన SIR ప్రక్రియలో పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయడం, BLAల నుంచి మండల, జిల్లా స్థాయి పార్టీ యంత్రాంగం వరకు సమన్వయం చేయడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షిం చేందుకు చర్యలు తీసుకున్నారు. SIRను కేవలం ఒక ఎన్నికల ప్రక్రియగా కాకుండా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు సంబంధించిన బాధ్యతగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఆయన రాజకీయ చైతన్యానికి నిదర్శనం.

**కార్యకర్తలే పార్టీకి వెన్నెముక**

శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయక త్వంలోని అత్యంత ప్రశంసనీయమైన అంశం కార్యకర్తలకు ఇచ్చే గౌరవం మరియు ప్రాధాన్యత. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం కార్యక ర్తలతో మమేకమవుతూ, వారి సమస్యలను వింటూ, బాధ్యతలు అప్పగి స్తూ, వారి సామర్థ్యాన్ని గుర్తించి అవకాశాలు కల్పించడం ద్వారా పార్టీ క్యాడర్‌లో నమ్మ కాన్ని పెంచారు. అందుకే ఆయన కేవలం పీసీసీ అధ్యక్షుడిగా కాకుండా తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు ఒక నమ్మకమైన నాయకుడిగా, దిక్సూచిగా నిలిచారు.

**రెండేళ్ల ప్రస్థానం – భవిష్యత్తుకు బలమైన పునాది**



పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారు స్మార్ట్ నాయకత్వం, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వం–పార్టీ సమన్వయం, సామాజిక న్యాయం, బీసీ కులగణన, జై బాపూ–జై భీమ్, జనహిత పాదయాత్ర, సంఘటన్ సృజన్ అభియాన్, జిల్లా–మండల స్థాయి కమిటీల ఏర్పాటు, PAC కమిటీల ఏర్పాటు, నాయకులకు శిక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, ఎన్నికల విజయాలు, SIR ప్రక్రియలో సమ న్వయం వంటి అనేక రంగాల్లో తనదైన ముద్ర వేశారు. ఈ రెండేళ్ల ప్రస్థానం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కేవలం ఒక అధ్యక్షుడి పదవీకాలం మాత్రమే కాదు —– పార్టీని క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పునర్నిర్మించి, భవిష్యత్ రాజకీయ విజయాలకు బలమైన పునాది వేసిన ఒక సంస్థాగత ప్రయాణం. రాబోయే రోజుల్లో కూడా శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత అండగా నిలుస్తూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత శక్తివంతమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షి స్తున్నాను. ఏఐసీసీ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారికి రెండు సంవత్సరాల విజయవంతమైన పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

జై కాంగ్రెస్!
జై హింద్!

పి. ప్రసన్నకుమార్ శర్మ
జనరల్ సెక్రటరీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC)
PCC అధ్యక్షుల కార్యాలయానికి అనుబంధం

# వర్షాల అసెంబ్లీ సమావేశాలలో 21 ఏళ్లకే ఓటు హక్కు తీర్మానం

హైదరాబాద్, 5 సెప్టెంబర్ 2026
(వెలుతురు) :

ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం కీలకంగా భావిస్తోంది. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశ పెట్టడానికి, అలాగే రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. 6వ తేదీ ఉదయం క్యాబినెట్ మీటింగ్ ఉండే అవకాశం ఉంది. ఈ వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులు, తీర్మానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారు. ఈ నెల 7వ తేదీ నుంచి జరిగే ఈ సమావేశాలలో ప్రధాన ఎజెండా, చర్చకు రాబోయే బిల్లులు, అంశాలపై నిర్ణయం తీసుకున్నారని సమాచారం. క్యూర్ బిల్లులో భాగంగా



ఔటర్ రింగ్ రోడ్డు.. ORR పరిధిలోని మున్సిపల్ పరిపా లనను పూర్తిగా ఆధునీకరించడానికి, సమూలంగా మార్చడానికి ఈ అసెంబ్లీ సమావేశాలలో చర్చించ నున్నారు. ఈ 'క్యూర్ బిల్లు'ను సభలో ఆమోదించే అవకాశం ఉంది. అంతే కాకుండా...ఎన్నికల్లో పోటీ చేసే వయోపరిమితి తగ్గింపు తీర్మానం చేయనున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల కనీస వయస్సును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించి పార్లమెంట్‌కు పంపనున్నారు ప్రభుత్వ పెద్దలు. రాష్ట్రవ్యాప్తంగా అమలులో భాగంగా ల్యాండ్ పూలింగ్... భూముల సమీకరణ మోడల్‌కు సంబంధించి ఒకే రకమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. అంతే కాకుండా... హిల్ట్ పాలసీపై, కొత్త పర్యాటక లేదా పారిశ్రామిక విధానాలకు సంబంధించిన అంశాలపై అసెంబ్లీలో చర్చ జరగనుంది. 22A కేటగిరీ భూముల వివాదంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సరికొత్త విధానానికి నాంది పలుకనుంది. ఆ విషయాలనే అసెంబ్లీలో ప్రస్తావిం చేందుకు సర్కార్ సిద్ధం అయ్యింది. నిషేధిత భూముల జాబితా... 22A కేటగిరీ కింద ఉన్న భూముల సమస్యలపై అసెంబ్లీలో ప్రధానంగా చర్చకు రానుంది. దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించే అవకాశం ఉంది ఇక ఈ అసెంబ్లీ సమావేశాలలో మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కూడా ప్రతిపక్షాలు ఈ అంశాన్ని చర్చకు పట్టు పట్టనుంది. మూసీ నది ప్రక్షాళన, బఫర్ జోన్లు, వివిధ



నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయడంపై చర్చించనున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుంది.

# మండల రాజకీయాల్లో "విజయ్" మంత్రం!

- **బీసీ యువనేత ఆకుబత్తిని విజయ్ కుమార్‌పై ఆసక్తికర చర్చ..!**
- **గ్రామ ఉపసర్పంచ్ నుంచి మండల రాజకీయాల వైపు దూసుకొస్తున్న కొత్త తరం నాయకుడు**

**శంకరపట్నం వెలుతురు సెప్టెంబర్ 05:**

శంకరపట్నం మండల రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. గ్రామస్థాయి ప్రజా నాయకత్వం నుంచి మండల రాజకీయాల వైపు వేగంగా అడుగులు వేస్తున్న కేశవపట్నం గ్రామ ఉపసర్పంచ్, కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీ అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్ పేరు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడిగా.. ఉన్నత విద్యావంతుడిగా.. న్యాయవాదిగా.. ప్రజా సమస్యలపై ముక్కుసూటిగా స్పందించే వ్యక్తిగా విజయ్ కుమార్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గ్రామస్థాయి రాజకీయాల్లో చూపించిన తనదైన శైలి ఇప్పుడు మండల రాజకీయాలపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.

### "గ్రామం దాటిన విజయ్".. మండలంపై గురి?

చిన్ననాటి నుంచే సామాజిక సేవ పట్ల ఆసక్తి కనబరిచిన విజయ్ కుమార్ ప్రజలతో మమేకమవుతూ తనకంటూ బలమైన అభిమాన వర్గాన్ని ఏర్పరచుకున్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసి న్యాయవాది వృత్తిలోకి రావడంతో ప్రజలతో ఆయనకు మరింత విస్తృత సంబంధాలు ఏర్పడ్డాయి.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో వార్డు సభ్యుడిగా విజయం సాధించడం, అనంతరం ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా కేశవపట్నంలో తన రాజకీయ బలాన్ని చాటుకున్నారు.అతి తక్కువ కాలంలోనే గ్రామస్థాయి నాయకుడిగా బలమైన గుర్తింపు పొందడం.. ఇప్పుడు మండల రాజకీయాలపై దృష్టి సారించడం.. విజయ్ కుమార్ రాజకీయ భవిష్యత్తుపై చర్చకు ప్రధాన కారణంగా మారింది.

### బీఆర్ఎస్‌లో చేరిక.. రాజకీయ అడుగులకు మరింత బలం

ఇటీవల మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో అభిమానులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరడం విజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానంలో మరో కీలక మలుపుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. వ్యక్తిగతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పరిచయాలు ఉండటం.. అన్ని వర్గాలతో సత్సంబంధాలు కొనసాగించడం.. గ్రామ గ్రామాన ప్రజలను కలుసుకోవడం విజయ్ కుమార్‌కు రాజకీయంగా అదనపు బలంగా మారుతున్నాయని ఆయన అభిమానులు చెబుతున్నారు.

### ముక్కుసూటి మాట.. సేవే ఆయుధం!

రాజకీయాల్లో మాటలకంటే ప్రజల మధ్య ఉండటానికే ప్రాధాన్యత ఇస్తున్న విజయ్ కుమార్.. తనదైన ముక్కుసూటి స్వభావంతో ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు అంటున్నారు. "ఎవరినీ అనుకరించడం కాదు.. తనదైన ముద్ర వేయడమే విజయ్ కుమార్ లక్ష్యం" అని ఆయన అభిమాన వర్గాలు పేర్కొంటున్నాయి. యువతతో సన్నిహితంగా ఉండటం, ప్రజా సమస్యలపై స్పందించడం, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వంటి అంశాలు ఆయనకు క్రమంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాయి.

### జెడ్పీటీసీ బరిలో విజయ్?

ప్రభుత్వం జెడ్పీటీసీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే శంకరపట్నం మండలం నుంచి బీసీ సామాజిక వర్గం తరపున విజయ్ కుమార్ పేరు బలంగా వినిపించే అవకాశముందని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్న ఆయన.. రానున్న రోజుల్లో తన రాజకీయ పరిధిని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### జెడ్పీటీసీ నుంచి రాజకీయ శిఖరాలకు వెళ్లిన చరిత్ర

శంకరపట్నం మండల రాజకీయ చరిత్రలో జెడ్పీటీసీ పదవి ద్వారా రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదిగిన నాయకులకు ప్రత్యేక స్థానం ఉంది.గతంలో జెడ్పీటీసీగా గెలుపొందిన బోడిగే శోభ అనంతరం చొప్పదండి ఎమ్మెల్యేగా విజయం సాధించి రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. అదేవిధంగా కన్నాపూర్‌కు చెందిన జాలి జనార్దన్ రెడ్డి, కాచాపూర్‌కు చెందిన లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాడికల్‌కు చెందిన బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు జెడ్పీటీసీ ఎన్నికల్లో తమ సత్తా చాటారు.ఈ నేపథ్యంలో ఇప్పుడు "విజయ్ కుమార్ కూడా జెడ్పీటీసీ బరిలోకి దిగితే?" అనే చర్చ మండల రాజకీయాల్లో మొదలైంది.

### బీసీ యువ నాయకత్వానికి కొత్త ముఖమా?

శంకరపట్నం మండలంలో బీసీ సామాజిక వర్గం నుంచి కొత్త తరం నాయకత్వం అవసరమనే చర్చ నేపథ్యంలో విజయ్ కుమార్ పేరు ప్రాధాన్యత సంతరించుకుంటోంది.యువతలో పరిచయాలు.. ప్రజల్లో వ్యక్తిగత గుర్తింపు.. న్యాయవాదిగా ఉన్న సామాజిక సంబంధాలు.. ఉపసర్పంచ్‌గా పొందిన అనుభవం.. జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ద్వారా ఏర్పడిన పరిచయాలు.. వీటన్నింటినీ కలిపి చూస్తే విజయ్ కుమార్‌కు రాజకీయంగా అనుకూల వాతావరణం ఏర్పడుతోందని ఆయన అభిమానులు భావిస్తున్నారు.

### మండల రాజకీయాల్లో "విజయ్" ఎఫెక్ట్?

ఇప్పటివరకు గ్రామ రాజకీయాల్లో తన ప్రభావాన్ని చూపించిన విజయ్ కుమార్.. ఇక మండల రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారా? అన్న ప్రశ్నకు రాజకీయ వర్గాల నుంచి ఆసక్తికర సమాధానాలు వినిపిస్తున్నాయి.రాజకీయాల్లో వెనుకడుగు వేయని స్వభావం.. ప్రజల మధ్య ఉండే తత్వం.. బీసీ యువ నాయకత్వం.. బలపడుతున్న అభిమాన వర్గం..ఈ నాలుగు అంశాలు విజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానానికి ఎంతవరకు బలంగా మారతాయో రానున్న రోజుల్లో తేలనుంది. "గ్రామం నుంచి మండలానికి.. మండలం నుంచి మరింత ఉన్నత రాజకీయాలకు.. విజయ్ కుమార్ ప్రయాణం ఎటువైపు?" ఇదే ఇప్పుడు శంకరపట్నం మండల రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.ఏది ఏమైనా.. ఆకుబత్తిని విజయ్ కుమార్ రాజకీయంగా వేస్తున్న ప్రతి అడుగు ఇప్పుడు మండల రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఆయన తీసుకునే నిర్ణయాలు శంకరపట్నం రాజకీయ సమీకరణాల్లో కీలక పరిణామాలకు దారితీస్తాయా? అనేది వేచి చూడాల్సిందే!



## ఆరోగ్యవంతమైన ప్రజలతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యం: కిషన్ రెడ్డి






- **ఆరోగ్యం, పోషకాహారం, ఫిట్‌నెస్‌పై అవగాహన మహా ఉద్యమంగా మారాలి**
- **యువతను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడేందుకు సమష్టి కృషి అవసరం**

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

ఆరోగ్యవంతమైన ప్రజలు లేకుండా ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యం కాదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దాలంటే ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, ఫిట్‌నెస్, క్రీడలు, మహిళలు, పిల్లల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఏ.వి. కళాశాల ప్రాంగణంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన జాతీయ పోషణ మాసోత్సవం ముగింపు కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్విజ్, పోస్టర్ మేకింగ్, వీడియో మేకింగ్, పోషకాహార వంటకాల తయారీ వంటి పోటీల ద్వారా విద్యార్థులు, యువత, మహిళల్లో ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావాలని అన్నారు.

### ప్రజా ఉద్యమంగా పోషణ కార్యక్రమాలు

పోషణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు సంబంధించిన కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజా ఉద్యమంగా మారాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్ర, నిత్య వ్యాయామం, నడక, యోగా, క్రీడలను రోజువారీ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అవసరానికి మించి నూనె, చక్కెర వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పిల్లలు, యువతలో అధిక బరువు, స్థూలకాయం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటివద్ద తయారు చేసే తాజా, పోషక విలువ లున్న ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు జంక్‌ఫుడ్‌పై ఆధారపడే అలవాటును తగ్గించాలని సూచించారు.

### డిజిటల్ పరికరాల వినియోగాన్ని నియంత్రించాలి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ శారీరక శ్రమను గణనీయంగా తగ్గించిందని కిషన్ రెడ్డి అన్నారు. సెల్‌ఫోన్, కంప్యూటర్, టెలివిజన్ వంటి డిజిటల్ పరికరాల వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో మొబైల్ వినియోగాన్ని తగ్గించి సమయానికి నిద్రపోవాలని చెప్పారు.

### యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడాలి

దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువత మాదకద్రవ్యాల బారిన పడటం ఆందోళనకరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, పోలీసు శాఖ, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.'నషా ముక్త్ భారత్', 'ఫిట్ ఇండియా', 'డ్రగ్ ఫ్రీ ఇండియా' వంటి కార్యక్రమాలు కేవలం నినాదాలు కాదని, దేశ భవిష్యత్తును కాపాడేందుకు చేపడు తున్న ముఖ్యమైన కార్యక్రమాలని అన్నారు. భారత యువ శక్తిని ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా తీర్చిదిద్దితేనే దేశం అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

### అవగాహన నుంచి ఆచరణ దిశగా అడుగులు: శృతి పాటిల్

పీఐబీ, సీబీసీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోషకాహారం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. వివిధ పోటీలు, కార్యక్రమాల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు ప్రాధాన్యతను వివరించినట్లు చెప్పారు. అవగాహన కార్యక్రమం ముగింపు కాదని, ఆరోగ్యకరమైన జీవనశైలిని ఆచరించేందుకు ఇది నాంది కావాలని ఆమె అన్నారు. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాధించేందుకు ఆరోగ్యవంతమైన సమాజం కీలకమని, ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం, ప్రజలు సమిష్టిగా భాగస్వాములు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ముగింపు కార్యక్రమంలో సామ జగన్మోహన్ రెడ్డి, ఏ.వి. ఎడ్యుకేషన్ బోర్డు సభ్యులు కె. వినోద్ రెడ్డి, ఏ.వి. కాలేజ్ కరస్పాండెంట్, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను అందించడమే లక్ష్యంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ, తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ తో కలిసి కార్యక్రమాల ను నిర్వహిస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచ ర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్యాన్‌ట్రె క్ అకాడమీ వ్యవస్థాపకురాలు , మెంటర్ సి ఏ, ఈఏ శీతల్ రాజ్‌పురోహిత్ తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. జయరాం మాట్లాడుతూ భారతదేశంలోని విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపు పొందిన కెరీర్ మార్గాలను పరిచయం చేయడమే గ్యాన్‌ట్రెక్ లక్ష్యమని తెలిపారు.ప్రత్యేకంగా అమెరికా ట్యా క్స్ రంగం లో కెరీర్‌ను నిర్మించాలనుకునేకి యుఎస్ ఎన్రోల్డ్ ఏజెంట్ యుఏక్రిఒక ము ఖ్యమైన ప్రొఫె షనల్ అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యు ఏ క్రిడెన్షియల్ ద్వారా అమెరికా ఐ ఆ ర్ఎస్ ముందు పన్ను చెల్లింపుదారుల కు ప్రాతి నిధ్యం వహించే గుర్తింపు లభిస్తుం దని తెలిపా రు. భారతదేశం నుంచే యుఎస్ ట్యాక్స్ రంగం లో గ్లోబల్ కెరీర్‌ను నిర్మించాలనుకునే యువతకు సరైన మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ స్కిల్స్, పరిశ్రమకు అనుగుణమైన శిక్ష ణ అందించడమే గ్యాన్‌ట్రెక్ అకాడమీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యుఎస్ క్రిడెన్షియల్ సాధించిన వారికి భారతదేశంలో ప్రారంభ స్థా యిలో రూ.5–6 లక్షల వార్షిక వేతన ప్యాకేజీలతో కెరీర్ అవకాశాలు అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు.12వ తరగతి, అంత కంటే పై విద్యార్హత కలిగిన విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, సి ఏ ఆస్పిరెంట్స్, ఈ ఏ కెరీర్ మార్గాన్ని తెలిపారు. ఈ ఏ పరీక్షలు మూడు పేపర్లుగా ఉండి, 100 శాతం ఏంసిక్యూ ఆధా రంగా ఉంటాయని, సగటున ఆరు నెలల్లో ఈ ఏ క్రిడెన్షియల్ సాధించే దిశ గా శిక్షణ అంది స్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం 8520050101, 9441792625, 809662 0051 నెంబర్స్ లలో సంప్రదించాలని కోరారు.



## ఉన్నత విద్యలో పరిశోధనా సంస్కృతికి టీజెహెచ్ఈ దోహదం చేయాలి

- **తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌ను విడుదల చేసిన గవర్నర్, ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా**

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

ఉన్నత విద్యారంగంలో పరిశోధన, అకడమిక్ ఎక్సలెన్స్, సమకాలీన అంశాలపై విజ్ఞానపూర్వక చర్చలకు తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ( టీజెహెచ్ఈ) కీలక వేదికగా నిలవాలని తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రచురిస్తున్న తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ( టీజెహెచ్ఈ) వాల్యూమ్–2, సంచిక–1 (జనవరి–జూన్ 2026)ను గవర్నర్ శుక్లా విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది."Universities in the Twenty–First Century: Renewal, Reforms and Roadmaps" అనే ప్రధాన అంశంతో వెలువడిన ఈ జర్నల్‌ను ఉన్నత విద్యారంగంలో చోటుచేసుకుంటున్న నూతన పరిణామాలు, సమకాలీన సవాళ్లు, సంస్కరణలు తదితర అంశాలపై పరిశోధనాత్మక చర్చలకు వేదికగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అంతర్జాతీయ, పీర్–రివ్యూడ్ ద్వైవార్షిక పరిశోధనా పత్రికగా ప్రచురిస్తోంది. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో పరిశోధన, అకడమిక్ స్కాలర్‌షిప్, సమకాలీన అంశాలపై విజ్ఞానపూర్వక చర్చలను ప్రోత్సహించేందుకు టీజెహెచ్ఈ ద్వారా ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, ఆయన బృందం చేస్తున్న కృషిని అభినందించారు. ఉన్నత విద్యకు సంబంధించిన అభివృద్ధి చెందుతున్న సవాళ్లపై పండితులు, అధ్యాపకులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు పరస్పరం చర్చించేందుకు, జ్ఞానాన్ని పంచుకునేందుకు, ఉన్నత విద్యాభివృద్ధికి వినూత్న మార్గాలను అన్వేషించేందుకు టీజెహెచ్ఈ వంటి అకడమిక్ వేదికలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. టీజెహెచ్ఈ ఆధారిత పరిశోధన, ఉన్నత విద్యా విధానాలపై నిర్మాణాత్మక చర్చలకు దోహదపడుతూ తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగానికి ప్రముఖ శాస్త్రీయ వేదికగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత విద్యారంగానికి గవర్నర్ అందిస్తున్న ప్రోత్సాహం, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, ఉన్నత విద్యారంగంలో అర్థవంతమైన విధానపరమైన చర్చలకు వేదిక కల్పించాలన్న మండలి నిబద్ధతకు టీజెహెచ్ఈ ప్రతిబింబమని పేర్కొన్నారు.



### సెప్టెంబర్ 26న రీచ్ కాన్‌క్లేవ్

హైదరాబాద్‌లో నిర్వహించనున్నరీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాన్‌క్లేవ్ (REACH Conclave) గురించి ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి గవర్నర్‌కు వివరించారు. ఈ కాన్‌క్లేవ్‌ను సెప్టెంబర్ 26న నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థాగత సహకారం, ఉన్నత విద్య భవిష్యత్తు తదితర అంశాలపై చర్చించేందుకు ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధకులు, ఇతర భాగస్వామ్య వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడం రీచ్ కాన్‌క్లేవ్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

# ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయవి ద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశుడి వినియోగంపై అవగాహన సదస్సు

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 05:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం విద్యార్థులు గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రు ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కమ్యూ నిటీ సైన్స్ కళాశాలలోని దుస్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందినవిద్యార్థులు గ్రామీణ అ వగాహన పని అనుభవ కార్యక్రమం రావేపులో భాగంగా ఆరుట్ల గ్రామపంచాయతీ వద్ద పర్యా వరణహిత గణేశుడి వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్య క్రమంలో విద్యార్థులు మట్టి గణేశ విగ్రహాలను ఉపయోగించడం వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం జలచరాలకు హాని మరియు పర్యావరణంపై ప్రతికూల ప్రభావా లు కలిగే అవకాశం ఉందని తెలిపారు అందువల్ల సహజ మట్టి సహజ రంగులతో తయారు చే సిన పర్యావరణహిత గణేశ విగ్రహాలను ఉపయో గించాలని సూచించారు అలాగే మట్టి గణేశు డిని ఇంట్లోనే లేదా చిన్ననీటి తొట్టిలో నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవ చ్చని




విద్యార్థులు వివరించారు పర్యావరణాన్ని పరిర క్షించడంతో పాటు సంప్రదాయాన్ని కొన సాగించే విధంగా మట్టి వినాయకుడి వైపు అడుగులు రేపటి తరాలకు పచ్చని వెలుగులుఅ నే సందేశంతో గ్రామస్థులకు అవగాహన కల్పించారుగ్రామస్థులు కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని ప ర్యావరణహిత గణేశ విగ్రహాల ఎంపిక, సహజ రంగులు మరియు నిమజ్జన పద్ధతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో పర్యావరణ పరిరక్షణ నీటి కాలుష్య నివారణ మరియు పర్యావరణహిత గణేశుడి వినియోగంపై అవగాహన పెంపొం దింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామపం చాయతీ పాలకమండలి సభ్యు లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన నుంచి ఆచరణకు..

- రెండు తరాల విద్యార్థుల అనుసంధానం
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమైన ఐబీఎస్ హైదరాబాద్ విద్యార్థులు



**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ (సీడబ్ల్యూడీ), క్లబ్ ఐనా ఆధ్వర్యంలో తెలంగాణలోని ప్రొద్దుటూరులోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమై సామా జిక అనుబంధాన్ని పెంపొందించేలా సాగింది.ఈ సందర్భంగా ఐబీఎస్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, పలు ఆసక్తికరమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు తమ ఆలోచనలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను ఉపా ధ్యాయులకు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు ప్రేమతో తయారు చేసిన కార్డులను అందుకున్న ఉపాధ్యాయులు ఆనందం, భావోద్వేగానికి లోనయ్యారు.అదేవిధంగా ఐబీఎస్ హైదరాబాద్ విద్యార్థులతో మమేకం కావడం ద్వారా పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్య, వివిధ కెరీర్ మార్గాలు, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కలిగింది. మరోవైపు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆశయాలు, కలలు, విద్యాపరమైన ఆకాంక్షలను తెలుసుకోవడం ఐబీఎస్ విద్యార్థులకు కూడా విలువైన అనుభవంగా మారింది. విద్యను తరగతి గదికే పరిమితం చేయకుండా సమాజంతో అనుసంధానం చేయడం, సానుభూతి, సామాజిక బాధ్యతను పెంపొందించడం ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం ఒక తరం మరో తరంతో కలిసిన సందర్భంగానే కాకుండా పరస్పర అభ్యాసానికి వేదికగా నిలిచింది. కార్యక్రమాన్ని సీడబ్ల్యూడీ ఎస్‌పీఓసీ, క్లబ్ ఐనా సభ్యురాలు వినీత, సీడబ్ల్యూడీ అండ్ డిజిటల్ పీఓసీ కీర్తి, ఆపరేషన్స్ పీఓసీ శిరీష సమన్వయంతో నిర్వహించారు. జూనియర్, సీనియర్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారు."విద్య కేవలం తరగతి గదిలోనే కాదు.. అనుభవాలను పంచుకోవడం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం, సమాజానికి తిరిగి ఇవ్వడం ద్వారా కూడా నిజమైన అభ్యాసం జరుగుతుంది" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

# శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ

- ప్రత్యేక క్యాంపెయిన్, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
పురపాలక సంఘం శంకర్పల్లి పరిధిలో ఎస్ఐఆర్ కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్న వారికి అధికారు లు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న ఓటర్లకు ఇటీవల హియ రింగ్ నిర్వహించారు. అయితే, వివిధ అనివార్య కారణాల వల్ల ఈ హియరింగ్‌కు హాజరు కాలేక పోయిన వారి కోసం ఎన్నికల సంఘం ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. ఇందులో భాగంగా శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 5, 6 (శని, ఆదివారాలు) తేదీల్లో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపె యిన్ నిర్వహిస్తున్నారు. శని వారం జరిగిన ఈ ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ కౌన్సిల్ సభ్యు లు పాల్గొని పర్యవేక్షించారు. మొదటి రోజు మున్సి పాలిటీ పరిధి లోని కొంతమంది ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకున్నారు.ఈ ప్రత్యేక క్యాం పెయిన్ ఆదివారం (సెప్టెంబర్ 6) కూడా కొన సాగనుంది. కాబట్టి నోటీసులు అందుకుని, హియరింగ్‌కు హాజరు కాని మిగిలిన ఓటర్లం దరూ తప్పనిసరిగా రేపు మున్సిపల్ కార్యాల యంలో లేదా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద తమ దస్తావేజులతో (డాక్యుమెంట్లతో) సంప్ర దించి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకో వాలని అధికారులు కోరారు. కొత్త ఓటు నమోదు కొరకు ఫారం-6, ఓటర్ల జాబితాలో సవరణల కొరకు ఫారం-7, ఫారం-8 లను పూరించి సంబంధిత అధికారులకు సమర్పిం చాలని ఈ సందర్భంగా అధికారులు, కౌన్సిల్ సభ్యులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు అర్థరహితం..

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
కాంగ్రెస్ ప్రభుత్వం దగా ప్రభుత్వం అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం వెంకట రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల సంక్షేమం, యువతకు ఉపాధి, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకె ళ్తున్నాం" అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమం–అభివృద్ధిని సమతుల్యంగా ముందు కు తీసుకెళ్తోందని తెలిపారు. పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన వారు.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు.శంకర్‌పల్లి మండ లంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో ఎమ్మెల్యే యాదయ్య అభివృద్ధి పనులు కొనసా గుతున్నాయని, గ్రామాలు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.. ఎవరిది మాటల ప్రభుత్వం, ఎవరిది చేతల ప్రభుత్వమో ప్రజలకు తెలుసు.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి పనిచేస్తోంది. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల అభివృద్ధే మా సమాధానం అని బొల్లారం వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# శంకరపల్లిలో రూ. 15 లక్షల నిధులతో భూగర్భ మురుగు నీటి కాలువ పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 05 :**
శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరిస్తూ భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ శనివారం ఘనంగా ప్రారంభించారు. మున్సి పాలిటీలోని 15వ వార్డులో రూ. 10 లక్షల స్టాంప్ డ్యూటీ నిధులతో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు, అలాగే 10వ వార్డులో రూ. 5 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న భూగర్భ మురుగు నీటి కాలువ పనులకు ఆయన అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆద ర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. వార్డుల్లో డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ భూగర్భ మురుగు నీటి కాలువల పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు తెలిపారు. నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ఎక్కడా నాణ్యత లోపించ



కుండా పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికా రులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజా సమస్యల పరి ష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేత పాండురం గరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు వసంత మహేందర్ రెడ్డి, గణేష్, ఆనంద్, కో-ఆప్షన్ సభ్యులు బాలకృష్ణ రెడ్డి, మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, డివిజనల్ ఇంజనీర్ జగదీష్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు , వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇక్ఫాయ్ యూనివర్సిటీలో విద్యార్థి బలవన్మరణం

- హాస్టల్ గదిలో శవమై కనిపించిన జార్ఖండ్‌కు చెందిన యువకుడు

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం పరిధిలోని ప్రసిద్ధ ఇక్ఫాయ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. క్యాంపస్ హాస్టల్ గదిలో ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డా డు. మృతుడిని జార్ఖండ్ రాష్ట్రం, జంషడ్‌పూర్‌కు చెందిన అమన్ కుమార్ ఉపాధ్యాయ (21)గా పోలీసులు గుర్తిం చారు. అతను సదరు యూనివర్సిటీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అమన్ కుమార్ ఉపాధ్యాయ క్యాంపస్ లోని హాస్టల్ గదిలో నివాసం ఉంటున్నాడు. అయితే, గది నుంచి ఎంతకీ బయటకు రాకపోవడం, అనుమానాస్పదంగా గది తలుపులు లోపలి నుంచి వేసి ఉండటంతో గమనించిన తోటి విద్యార్థులు, సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శంకర్ పల్లి



పోలీసులు తలుపులు బద్దలుకొట్టి చూడగా, అమన్ కుమార్ మృతదేహం లభ్యమైంది.దీంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం మరియు పోలీసులు సమాచారం అందించారు. ఈ మేరకు శంకర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని,




అసలు విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? చదువుల ఒత్తిడినా లేక వ్యక్తిగత కారణాలా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. క్యాంపస్‌లో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో తోటి విద్యార్థుల్లో తీవ్ర దిగ్భ్రాంతి, విషాద ఛాయలు అలుముకున్నాయి.

# శంకర్పల్లిలో విద్యార్థి, యువజన గర్జన




- ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై బిఆర్ఎస్ భారీ ర్యాలీ
- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి
- జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి
- బిఆర్ఎస్ నేతలు గండిచెర్ల, బద్ధం, ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి డిమాండ్

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
ప్రస్తుత ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో యువత, విద్యార్థులకు జరిగిన అన్యాయానికి నిరసనగా బిఆర్ఎస్



పార్టీ పిలుపులో భాగంగా శనివారం శంకర్పల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బద్ధం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో స్థానిక కళాశాల విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా శంకర్పల్లి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా విద్యార్థులు, యువతతో కలిసి నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే సమగ్ర జాబ్ క్యాలెండర్ ప్రకటిం చాలని, అలాగే ఎన్నికల వేళ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం జరిగిన సభలో బిఆర్ఎస్ నాయకులు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, బద్ధం శశిధర్ రెడ్డి, ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్నా



విద్యార్థి, నిరు ద్యోగ లోకానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెం ట్ అందక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, ఉద్యో గాల భర్తీపై స్పష్టత లేక యువత తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే శంకర్పల్లి కేంద్రంగా విద్యార్థి, యువజన శక్తులను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.



# మొకిలా అభివృద్ధికి 'వికసిత్ గ్రామపంచాయతీ' ప్రణాళిక

- ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత
- నీటి సంరక్షణ, పంట కుంటల నిర్మాణంపై ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ దిశానిర్దేశం

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 5 :**
గ్రామంలోని సమస్యలను గుర్తించి, ప్రజల అవస రాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి సాధించేందుకు 'వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక'కు మొకిలాలో శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు శంకర్‌పల్లి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని వనరులు, మౌలిక వసతులు, సమస్యలు, అభివృద్ధిలోని లోటుపాట్లను గుర్తించి ప్రజల భాగస్వా మ్యంతో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని ఎంపీ డీవో సూచించారు. ప్రభుత్వ నిధులను అత్యవసర సమ స్యల పరిష్కారానికి సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రతి పనికి పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.

## నీటి సంరక్షణకు పెద్దపీట

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో నీటి సంరక్షణ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రవీణ్‌కుమార్ సూచిం చారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. జలసిరి పథకంలో భాగంగా పంట కుంటల నిర్మాణానికి రైతులు



ముందుకు రావాలని, తద్వారా భూగర్భ జలాల పెంపు తో పాటు సాగునీటి లభ్యతను మెరుగుపరచుకోవచ్చని వివరించారు.గ్రామంలో తాగునీరు, రహదారు లు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, ఆరోగ్యం తదితర రంగా ల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ తెలిపారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలు సుకుని, వాటికి పరిష్కారం చూపడమే గ్రామసభ ప్రధాన ఉద్దేశమన్నారు.గ్రామ సెక్రెటరీ నరసింహ సమ న్వయం చేసిన ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎండి ఆజాం, చేవెళ్ల రాజు, లేగల శ్రీను, ఎల్.కిరణ్, వి.వేణుకుమార్, సొసైటీ సీఈఓ (పీఏసీఎస్) కె.సురేందర్, టి.లక్ష్మణ్, సిహెచ్.ప్రసాద్, మహేష్, మన్నే నవీన్, బి.ప్రేమ్‌కుమార్ నాయకులు, గ్రామస్తులు పాల్గొ న్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే మొకిలాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ పేర్కొన్నారు.



## గుండాల మండలంలో
# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- **ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం – విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర**

**గుండాల, సెప్టెంబర్ 5 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వెల్మజాల. అనంతరం. సీతారాంపురం. సుద్దాల. ఒక గ్రామాల పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ గుండాల మండలం కేంద్రం తోపాటు పలు కార్యక్రమాలు చేపట్టారు.గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారి ప్రాధాన్యతను వివరించారు.అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.



ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, సరైన మార్గంలో నడిపిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహిస్తారని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, ఆ విద్యను అందించే ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్యార్థుల జీవితాల్లో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారి మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ సాయి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న గౌడ్. శర్ఫొద్దిన్. శ్రీను, రమేష్. ప్రశాంత్. అండాలు. సంధ్య అనిత. ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల జెఏసి రాష్ట్ర ప్రధాన
# కార్యదర్శి గా బత్తుల గణేష్ నియామకం

- **ఉత్తర్వులు జారీ చేసిన చైర్మన్ తోగరి కరుణాకర్**

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 05:**

తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల గణేష్ నియామకమయ్యారు. జెఏసి చైర్మన్ తొగరి కరుణాకర్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా నల్గొండ జిల్లా, రామన్నపేట కి చెందిన సంచలనం జాతీయ వార్త పత్రిక చీఫ్ ఎడిటర్ బత్తుల గణేష్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాపై విశ్వాసం ఉంచి, ఎంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్ లు, క్లబ్ లు, అసోసియేషన్ లు అన్ని వర్గాల జర్నలిస్ట్ మిత్రులను కలుపుకుని నిరంతరాయంగా కృషి చేస్తూ, జెఏసి ఆశయాలు నెరవేరే వరకు నాకు అప్పగించిన



బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీల బలోపేతానికి నా వంతు సహకారం అందిస్తాననీ తెలిపారు.

## విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 05:**

హైదరాబాద్ తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోరం నాయకులు ప్రొఫెసర్ కోదండరాంతో కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .తెలంగాణ ఉద్యమంలో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు.“తెలంగాణ సాధన కోసం సాగిన ప్రజా ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం స్ఫూర్తి దివ్యాంగుల హక్కుల సాధన ఉద్యమానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు.దివ్యాంగుల విద్య, ఉపాధి, సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్




మారవేణి చంద్రశేఖర్ యాదవ్ ఉపాధ్యక్షులు జి రేణుక సహాయ కార్యదర్శి డాక్టర్ జి నాగేశ్వర్ సభ్యులు కరుణాకర్, భువనేశ్వర్, శంకర్, రాములు, నరసింహ, స్వామి నాయకులు కార్యకర్తలు, దివ్యాంగ విద్యార్థులు , తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు.

## వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ లో
# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 05:**

మండలంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో, ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, మహోన్నత శిక్షకుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం ప్రారంభంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ ప్రధానోపాధ్యాయులు వెలిమినేటి మల్లేష్ ఉప ప్రధానోపాధ్యాయురాలు అస్మా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు తిరగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలను నేర్పుతూ, సరైన మార్గంలో నడిపించే మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవాన్ని, సర్వోతోముఖాభి




వృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు, గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ముత్యాలు, స్వామి, సుధారాణి, కొండ సాయి, విజయ, జానకి, విద్యాసాగర్, సునీత, రాజేశ్వరి, సరిత, ఉమ పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలిగా పద్మజకు సన్మానం

**గుండాల సెప్టెంబర్ 5 (వెలుతురు )**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా. అన్న భీమోజు పద్మజకు .సన్మానం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డు పొందిన అన్నబీమోజు పద్మజను ఘనంగా సన్మానించారు.35 ఏళ్లుగా విద్యారంగంలో సేవలందిస్తున్న పద్మజ 11 ఏళ్లు ఎస్‌జీటీగా, 23 ఏళ్లు గణిత శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ప్రస్తుతం సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె పాఠశాల వరుసగా మూడు సంవత్సరాలుగా పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది.ఈ అవార్డు తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని, తనపై మరింత బాధ్యత పెరిగిందని పద్మజ తెలిపారు. ఈ ఏడాది కూడా పదో తరగతిలో 100 శాతం




ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# జనార్ధన్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ

**నూతనకల్ సెప్టెంబర్ 5(వెలుతురూ )**

బిక్కుమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజకీయ కురువృద్ధులు రామసహాయం జనార్దన్ రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురయ్యారు ఈ విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం బికుమల్ల గ్రామంలో జనార్దన్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి జనార్దన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూక కిరణ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి బిక్కుమళ్ళ సర్పంచ్ మమత–అనుప్ రెడ్డి ఉప సర్పంచ్ మద్దెల ధనమ్మ– గంగరాజు మాజీ సర్పంచ్ బొల్లేపల్లి అశోక్ మండల కాంగ్రెస్ నాయకులు జహంగీర్, ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి,జటంగి గణేష్ యాదవ్,చురకంటి చంద్రారెడ్డి, కృష్ణా ప్రశాంత్, నాగరాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు సమ్మెట సుధాకర్,బొల్లేపల్లి సాయి, కాసోజు



ఈశ్వరయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలిగా పద్మజకు సన్మానం

**గుండాల సెప్టెంబర్ 5 (వెలుతురు ) :**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా. అన్న భీమోజు పద్మజకు .సన్మానం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డు పొందిన అన్నబీమోజు పద్మజను ఘనంగా సన్మానించారు.35 ఏళ్లుగా విద్యారంగంలో సేవలందిస్తున్న పద్మజ 11 ఏళ్లు ఎస్‌జీటీగా, 23 ఏళ్లు గణిత శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ప్రస్తుతం సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె పాఠశాల వరుసగా మూడు సంవత్సరాలుగా పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది.ఈ అవార్డు తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని, తనపై మరింత బాధ్యత పెరిగిందని పద్మజ తెలిపారు. ఈ ఏడాది కూడా పదో తరగతిలో 100




శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

**మునుగోడు,సెప్టెంబర్ 5 (వెళితురు):**

మండల పరిధిలోని గంగోరిగూడెం గ్రామానికి చెందిన దాసరి గోపాల్ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన ఎల్‌ఓసీ ని గ్రామ సర్పంచ్ గోపగోని పాపయ్యగౌడ్ గోపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా పార్క్ ధర్నాలో పాల్గొన్న
# మోత్కూరు మండల బీజేపీ నాయకులు

**కాంగ్రెస్ నిర్ణయం.. భూ యజమానుల పాలిట పెనుశాపం!**

**మోత్కూర్, సెప్టెంబర్ 05,వెలుతురు :**

22-A ను తీసివేసి ప్రజల ఆస్తులను కాపాడాలని శనివారం నాడు ఇందిరా పార్క్ వద్ద బీజేపీ చేస్తున్న ధర్నా కార్యక్రమానికి మోత్కూరు మండల బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంక్షల పేరుతో ప్రజల సొంత భూములను, ఇండ్లను, ఇండ్ల స్థలాలను అమ్ముకోలేని పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం దారుణమని మోత్కూరు మండల బీజేపీ నాయకులు మండిపడ్డారు. అవసరాలకు ఉపయోగపడాల్సిన సొంత భూమిని విక్రయించుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే..

ఇది ప్రజా పాలనా? లేక ప్రజల హక్కులపై ఆంక్షలా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజల భూములకు విముక్తి కల్పించాల్సిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తోందని విమర్శించారు. 22-A సమస్యను తక్షణమే పరిష్కరించి భూ యజమానులకు హక్కులు




కల్పించాలి. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మోత్కూరు మండల బీజేపీ అధ్యక్షులు గుధే మధుసూదన్ యాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపెల్లి గణేష్, పనకబండ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు లేలెల బాలనరసింహ, గుంటి సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమల రెడ్డి, బీజేపీ నాయకులు నల్లపోగుల వెంకన్న, కడమంచి సైదులు, ముక్కముల గణేష్, లోతుకుంట ధర్మ, రాధారపు చెందు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు ఆన్లైన్ లో పంట నమోదు చేసుకోవాలి

- **వ్యవసాయ అధికారి సైదా నాయక్**

**నూతనకల్ సెప్టెంబర్ 5(వెలుతురు ):**

నూతనకల్ మండలంలోని దర్శనపల్లి గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే డిసిఎస్ మానిటరింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ డి సి ఎస్ వాలంటీర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో వాలంటీర్లు నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ను పరిశీలించారు. వెరిఫికేషన్‌లో భాగంగా ప్రతి రైతు సోదరుడు తమ పంటలను తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకోవాలని, డి సి ఎస్ వాలంటీర్లకు సహకరించాలని రైతులకు సూచించారు.

# NIMZలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

- విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి...
- CPI జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, AIYF రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీకాంత్...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**



కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ)లో స్థానిక యువతకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ డిమాండ్ చేశారు. పరిశ్రమల ఏర్పాటు కోసం స్థానికులు తమ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్నప్పటికీ, ఆయా పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కకపోవడం సరికాదన్నారు. శనివారం జహీరాబాద్ భారత్‌నగర్‌లో అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) సంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో అనేక పరిశ్రమల ఏర్పాటుకు స్థానికులు సహకరిస్తున్నారని, అయితే పరిశ్రమల్లో స్థానికులకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని అన్నారు. NIMZలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే AIYF ఆధ్వర్యంలో యువతను సమీకరించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.AIYF రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీకాంత్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి సామాన్యులకు అందని ద్రాక్షగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం వల్ల విద్యారంగంలో ప్రైవేటీకరణ పెరుగుతోందని విమర్శించారు. విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల కోసం యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8న యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో AIYF రాష్ట్ర మహాసభల సందర్భంగా యువజన కవాతు నిర్వహించనున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ప్రతినిధుల సభలు జరుగుతాయని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం AIYF సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా ఎం. సతీష్, కో-కన్వీనర్లుగా టి. రాజు, సయ్యద్ అజీజ్ ఎన్నికయ్యారు. సభ్యులుగా పాండు, కీర్తి కుమార్, రాములు, శ్రీకాంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. ఆనంద్‌తో పాటు AIYF నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయండి

- విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి
- ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05:**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు. విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్య ప్రతి బాలుడి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కు సమర్థవంతంగా అమలయ్యేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్యా హక్కు చట్టం అమలు తీరు, పాఠశాలల్లో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మానవ హక్కుల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సదస్సుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05:**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని పంచగమా కమాన్ వద్ద శనివారం నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులు హన్మయ్య ముదిరాజ్, సతీష్, పరమేశ్వర్‌లను ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతన గృహ యజమా నులు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జహీరాబాద్‌లో న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు...


**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబరు 05:**

విద్యార్థులు చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ జి. కవితాదేవి సూచించారు. మండల న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఖలీల్‌తో కలిసి ఆమె విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చదువుపై శ్రద్ధ చూపాలని, పెద్దలను, తోటివారిని గౌరవించాలని న్యాయమూర్తులు సూచించారు. బాలికలు, మహిళల పట్ల అసభ్యంగా లేదా దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచిం చారు.మోటారు వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టంపై కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇస్మాయిలప్ప, దామోదర్‌రెడ్డి, మహేష్, జగన్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# విజేత హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 5:**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను సరైన దిశలో నడిపించే మార్గదర్శకులు ఉపాధ్యాయులని, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండాలని, వారు చూపించే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడి బలవన్మరణం

- వివరాలు వెల్లడించిన పట్టణ ఎస్ఐ లవ కుమార్

**జహీరాబాద్ వెలుతురు, సెప్టెంబరు 05:**

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్ గ్రామం నేతాజీ నగర్‌లో చోటుచేసుకుంది. జహీరాబాద్ టౌన్ ఎస్ఐ ఎన్. లవ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేతాజీ నగర్‌కు చెందిన మట్టు నరేష్ (31) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసైన నరేష్ ఎంత చెప్పినా మద్యం సేవించడం మానలేదని తెలిపారు.శనివారం మధ్యాహ్నం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకుని మృతిచెందాడు. మృతుడి అన్న నర్సిములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.



# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు..

- కరీంనగర్‌లో కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' పూర్తిగా అట్టర్ ఫ్లాప్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు చేసిందేంటి?
- కుటుంబ వారసత్వ రాజకీయాలకు, ప్రజా పోరాటాలకు చాలా తేడా ఉంది
- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్....

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:**

కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' కార్యక్రమం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందని , పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత సమస్యలు గుర్తుకురాని కేటీఆర్‌కు, అధికారం కోల్పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' పేరుతో యువత గుర్తుకు వచ్చారా అనికరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ గురించి మాట్లాడే ముందు కేటీఆర్ తన రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలని హితవు పలికారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రజల మధ్య నిరంతరం పోరాడుతూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్ అయితే, కేటీఆర్ మాత్రం కుటుంబ రాజకీయ వారసత్వంతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని విమర్శించారు. "ఒకరు ప్రజల మధ్య నుంచి ఎదిగిన జననేత అయితే.. మరొకరు కుటుంబ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన వారసుడు" అని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్ ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు ఎన్నికల సమయంలో వచ్చి రాజకీయ డైలాగులు చెబుతున్నారో స్పష్టంగా గమనిస్తున్నారన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఇచ్చిన హామీలు, చేసిన అన్యాయాలను కేటీఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యలు, ఆత్మహత్యలపై అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ తీవ్ర విమర్శలకు గురైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువకులకు ప్రతి నెల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసి, వారి జీవితాలతో చెలగాట మాడారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు, పోటీ పరీక్షలు, పేపర్ లీకేజీల వ్యవహారాలతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 317 జీవో కారణంగా ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు అప్పటి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం తోనే యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని ఆయన ఆరోపించారు."పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత ను పట్టించుకోని కేటీఆర్ అధికారం పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' తో మళ్లీ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని " ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ చేసిన కృషి , కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు ప్రజలకు తెలుసన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 12బీ హోదా, ఎస్ఆర్ఆర్ కళాశాలకు అటానమస్ హోదా సాధించడంలో బండి సంజయ్ కృషి కీలకమని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి, నగరంలోని మౌలిక వసతుల కల్పనకు కేంద్ర నిధులు అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.సిరిసిల్ల అభివృద్ధికి కేటీఆర్ తెచ్చిన నిధులెన్ని? ఆయన ప్రశ్నించారు.కరీంనగర్ అభివృద్ధిపై మాట్లాడుతున్న కేటీఆర్.. ముందుగా తాను ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతమేరకు నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్.. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నయాపైసా తెచ్చినవా?" అని ఆయన నిలదీశారు. కేసీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ లాంటి వారు ఎంపీలుగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు ఏవిధమైన నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ని సభలు పెట్టినా, ఎంత పెద్ద రాజకీయ నినాదాలు చేసినా యువతను మోసం చేసిన బీఆర్ఎస్ చరిత్రను కరీంనగర్ ప్రజలు మరిచిపోరన్నారు.. కరీంనగర్ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరు వస్తున్నారో ప్రజలు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, భూపతి రవీం దర్, మేకల వెంకటేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, కర్రే అనిల్, పొన్నం మొండయ్య, కొలిపాక శ్రీనివాస్, సాధినేని మునిందర్ పాల్గొన్నారు.







# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కౌడిపల్లి సెప్టెంబర్ 5(వెలుతురు)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బుజరంపేట పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎన్ గన్యా గారిని మరియు ఉపాధ్యాయులు నరేష్, మహేష్, వేణుగోపాల్, ప్రసాద్ రావు ,మమత, సంధ్య ,శివకుమార్, భాగ్యలక్ష్మి లను పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ యాసిన్ ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భుజరంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ పిజి హెడ్మాస్టర్ పట్లోళ్ల సురేష్ గారు హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెంటయ్య ,నితీష్ ,సురేష్, రమేష్, నాగరాజు, నర్సింలు తో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: ఎమ్మెల్యే మాణిక్‌రావు...
- జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి.. జీవో 97ను రద్దు చేయాలి.

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన సమరభేరి నాలుగో రోజు కొనసాగింది. ఎమ్మెల్యే కొణింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ నుంచి జాతీయ రహదారి మీదుగా భవాని మందిర్ ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీ, అర్హులైన నిరు ద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, తొలి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.


### వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టాలని మాణిక్‌రావు డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

### జీవో 97ను రద్దు చేయాలి

జీవో నంబర్ 97 పేరుతో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆశలను ప్రభుత్వం అడియాశలు చేసిందని మాణిక్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ సమస్యలను వెల్లడిం చారు. విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఇందిరా పార్క్ వద్ద బిజెపి దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**

మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద భూభారతి పై బిజెపి చేపట్టిన మహాదీక్ష లో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిలకు మద్దతుగా శనివారం సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్ మహా దీక్షలో పాల్గొన్నారు.. ప్రభుత్వం వెంటనే 22 ఏ భూములపై విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.. 22 ఏ కు సంబంధించి పేద ప్రజల భూములకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి.. బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్.. బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో అక్రమ ప్రవేశాలపై విచారణ జరపాలి

- **2026-27 విద్యా సంవత్సరానికి శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో బీ-కేటగిరీ మరియు ఎన్నారై కోటా ప్రవేశాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి విచారణ పూర్తయ్యే వరకు ర్యాటిఫికేషన్ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలి**
- **ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

2026–27 విద్యా సంవత్సరానికి శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న బీ–కేటగిరీ మరియు ఎన్నారై కోటా ప్రవేశాల ప్రక్రియ మెరిట్ ఆధారంగా కాకుండా ఎవరైతే డబ్బులు ఎక్కువ ఇచ్చిన వారికే సీట్లు ఇచ్చారని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శనివారం రోజున బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా సిఎస్ఈ,సిఎస్ఎం,ఈసిఈ బ్రాంచీల సీట్ల కోసం ఉన్నత విద్యా మండలి నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎప్ సెట్ లో క్వాలిఫై కాకున్న, ఇంటర్మీడియట్లో మార్కుల శాతం తక్కువ ఉన్న వారికి అడ్మిషన్లు ఇచ్చారని అదేవిధంగా,NRI స్పాన్సర్‌షిప్, అర్హత ప్రమాణాలు, ఫీజు నిర్మాణం, విద్యార్థుల ప్రవేశ రికార్డులు, NRI కోటా కింద మెరిట్ వివరాలు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**కోరుతున్న చర్యలు:**

2026–27 విద్యా సంవత్సరానికి వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల, శంషాబాద్‌లో జరిగిన బీ–కేటగిరీ మరియు NRI కోటా ప్రవేశాలపై సమగ్ర విచారణ జరిపించాలి.ప్రతి విద్యార్థి యొక్క అప్లికేషన్ ఫారం, మెరిట్ /సెలక్షన్ జాబితా, ఇంటర్మీడియట్ /EAPCET/JEE వివరాలు, ఫీజు రసీదులు, NRI స్పాన్సర్‌షిప్ పత్రాలు, ప్రవేశ రికార్డులను పరిశీలించాలి.విద్యార్థుల నుంచి విరాళాలు/క్యాపిటేషన్ ఫీజుల రూపంలో అదనపు మొత్తాలు ఏమైనా వసూలు చేశారా అనే విషయాన్ని విచారించాలి.బీ–కేటగిరీ మరియు NRI కోటా సీట్ల కేటాయింపు మెరిట్ , ప్రభుత్వం/ AICTE/ JNTUH/TSCHE నిబంధనలకు అనుగుణంగా కచ్చితంగా జరిగిందా అనే విషయాన్ని నిర్ధారించాలి. కళాశాల వద్ద ఉన్న అన్ని ప్రవేశ రికార్డులు, ఫీజు వివరాలు,



సీట్ల కేటాయింపు వివరాలను స్వాధీనం చేసుకుని సమగ్రంగా పరిశీలించాలి.వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన బీ–కేటగిరీ మరియు NRI ప్రవేశాల TSCHE ర్యాటిఫికేషన్ ప్రక్రియను విచారణ పూర్తయ్యే వరకు తక్షణమే నిలిపివేయాలి.విచారణలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు ఇచ్చినట్లు లేదా విరాళాలు/క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసినట్లు నిర్ధారణ అయితే, కళాశాల యాజమాన్యంపై , బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన , శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం

- **గడ్డమీది బాలరాజు**

**మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 05:**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు అందుకున్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకల చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ తనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సామాన్య ప్రజానీకం అధికంగా నివసించే ప్రాంతంలో ఓ ప్రైవేటు పాఠశాల అతి తక్కువ ఫీజులతో నెలకొల్పి విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రయివేట్ విద్య అందని ద్రాక్ష అనుకుంటున్న ఈ రోజుల్లో తాను నెలకొల్పిన



పాఠశాలలో బడుగు, బలహీన ప్రజల స్థోమతకు తగిన విధంగా ఫీజులు ఉంటాయాన్నారు. విద్యా సంస్థలతోనే కాకుండా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేసేందుకు పాటుపడుతానని స్పష్టం చేశారు. తనకు జిల్లా పురస్కారం దక్కడానికి చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామన్నపేట హాస్పిటల్ 100 పడకల హాస్పిటల్ గా మారేది ఎప్పుడు

- **బిఎస్.పి మండల అధ్యక్షుడు నకరికంటి నరేష్**



**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 05:**

రామన్నపేట ఏరియా హాస్పిటల్ పట్టించుకునే నాధుడే లేడు ప్రభుత్వాలు వస్తున్నాయి.పోతున్నాయి. కానీ ప్రజలు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి పరిష్కారం ఎవరు చూపిస్తారు? ఎంతోమంది హాస్పిటల్ ముందు దీక్షలు చేపట్టిన ఇదిగో చేస్తాము అదిగో చేస్తాము అన్నారు. గానీ ఇంతవరకు ఈ రామన్నపేట మండలం ఏరియా హాస్పిటల్ ని అభివృద్ధి లోకి రాలేదు. ప్రజల బతుకులు మాత్రం చస్తూ బతుకుకుంటూ గడుస్తున్నాయి. జ్వరం వచ్చిన కాల్ నొప్పి వచ్చిన కామినేని హాస్పిటల్ కి నల్లగొండ లేదా హైదరాబాద్ మధ్యలో ట్రీట్మెంట్ అందకపోవడం వల్ల మధ్యన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది.

ఏరియా హాస్పిటల్లో సారీ మధ్యలోనే పానాలు కోల్పోతున్నారు. దీన్ని పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి 100 గత మూడు నెలల క్రితం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తామని హామీ ఇచ్చి వెళ్లిపోయారు.

నిర్మాణం చేయాలి. బీఎస్పీ మండల అధ్యక్షుడు నకరే కంటి నరేష్



# బడంగ్ పేట్ హాలీవుడ్ సెలూన్ నూతన శాఖ ఘన ప్రారంభోత్సవం

**బడంగ్‌పేట్, వెలుతురు సెప్టెంబర్ 5:**

బడంగ్‌పేట్‌లో హాలీవుడ్ సెలూన్ – యూనిసెక్స్ హెయిర్ & బ్యూటీ నూతన శాఖను ఘనంగా ప్రారంభించారు. సెలూన్ ప్రొప్రైటర్ రామిడి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్దబావి ఆనంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో పురుషులు, మహిళలకు నాణ్యమైన హెయిర్ మరియు బ్యూటీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.హాలీవుడ్ సెలూన్‌లో హెయిర్ కటింగ్, హెయిర్ స్టైలింగ్, బ్యూటీ తదితర సేవలు ఆధునిక పద్ధతుల్లో అందుబాటులో ఉంటాయని ప్రొప్రైటర్ రామిడి సుధాకర్ రెడ్డి తెలిపారు. నాణ్యత, పరిశుభ్రతతో పాటు వినియోగదారుల సంతృప్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, స్థానికులు పాల్గొని హాలీవుడ్ సెలూన్ నూతన శాఖకు శుభాకాంక్షలు తెలిపారు.

# TGEJAC రంగారెడ్డి జిల్లా — "చలో హైదరాబాద్" సన్నాహక సమావేశం



**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 05:**

శనివారం రోజున TGEJAC రంగారెడ్డి జిల్లా ఊటు యశ్వంత్ చైర్మన్ మరియు డాక్టర్ రామారావు, కన్వీనర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రంగారెడ్డి జిల్లా TNGO భవన్‌లో, 2026 సెప్టెంబర్ 10న నిర్వహించనున్న TGEJAC "చలో హైదరాబాద్" కార్యక్రమంకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు అనుబంధ సంఘాల సభ్యులను పెద్ద సంఖ్యలో సమీకరించి "చలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొనేలా చేయడంపై విస్తృతంగా చర్చించారు.అలాగే, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో నియోజకవర్గాల వారీగా పర్యటనలు, విస్తృత ప్రచారం మరియు సమీకరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు.ఈ సమావేశానికి TGEJAC చైర్మన్ శ్రీ ఉటు యశ్వంత్, కన్వీనర్ డా. కె. రామారావు, కో–కన్వీనర్ శ్రీ శ్రీనేష్ కుమార్ నోరి, శ్రీ నూతనకంటి వెంకట్, శ్రీ శ్రీనివాస్ తదితర జిల్లా నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగులు , అను బంధ సంఘాలన్నీ సమిష్టిగా కృషి చేసి, TGEJAC "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 05:**

మున్సిపాలిటీ పరిధిలో నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారు, అడ్వకేట్ గట్టు మొగలయ్య ముదిరాజ్ గార్ల చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ 26 వేల రూపాయల చెక్కును చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి కి చెందిన బోలమోని శంకరయ్య గారు మరియు వారి కుటుంబ సభ్యలకు శనివారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి కార్యాలయంలో వారు అందజేస్తూ బీసీ రాజ్యాధికారం కోసం ప్రతి



ఒక్క బీసీ ప్రజలు భాగస్వాములు కావాలని, పేద వర్గాలకి ప్రభుత్వ సంక్షేమ అందజేసే విధంగా మా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుందని తెలిపారు .

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

# ఉపాధ్యాయులను సత్కరించిన సైబరాబాద్ సీపీ

- **గచ్చిబౌలిలో జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం – విద్యార్థులతో ముఖాముఖి**

**సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, గచ్చిబౌలిలోని జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరి జీవితంలో తన తల్లే తొలి గురువు" అని అన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో ప్రతిభావంతులైన ఉపా ధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. "విద్యార్థులు ఉన్నతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమే ఉపాధ్యాయులకు మనం అందించే గొప్ప బహుమతి" అని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, రోడ్డు భద్రత, ట్రాఫిక్, మహిళల భద్రత, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడంలో ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా సీపీ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు.









**ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థి జూడ్ ప్రశ్న**

విద్యార్థి జూడ్ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని కోరాడు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించేలా అవగాహన కల్పించాలని సీపీని కోరాడు. విద్యార్థి ప్రశ్నకు స్పందించిన సీపీ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి వాహనదారుడు హెల్మె ట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.

**మహిళల భద్రతపై విద్యార్థిని ప్రశ్న**

విద్యార్థిని స్నేహిత , మహిళలు, బాలికల భద్రత కోసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సీపీని ప్రశ్నించగా, సీపీ బదులిస్తూ మహిళలు, బాలికల రక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో SHE Teams నిరం తరం పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు లేదా బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే డయల్ 100 లేదా 112 కి ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

**డ్రగ్స్ పై విద్యార్థులు ప్రశ్న**

కొంతమంది విద్యార్థులు తమ పాఠశాలకు వచ్చే మార్గంలో కొందరు వ్యక్తులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు కనిపిస్తున్నారని సీపీ దృష్టికి తీసుకువచ్చారు.సీపీ స్పందిస్తూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా, రోడ్డు దాటే సమయంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి వారి సహాయం తీసుకోవాలని విద్యార్థినులకు సీపీ సూచించారు.

**సైబర్ మోసాలపై విద్యార్థి నిఖిల్ ప్రశ్న**

విద్యార్థి నిఖిల్ మాట్లాడుతూ ఒక రోజు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని కోరగా, ఓటీపీ చెప్పిన వెంటనే తన ఖాతా నుంచి రూ.4,000 డెబిట్ అయ్యాయని సీపీ దృష్టికి తీసుకువచ్చాడు. ఇలాంటి మోసాల నుంచి ఎలా జాగ్రత్త పడాలని ప్రశ్నించాడు. స్పందించిన సీపీ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంక్ వివరాలు, పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**

ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సీపీ డా. ఎం. రమేష్ ఘనంగా సత్కరించారు. హెచ్ ఎమ్ రెహానా బేగం, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మునీర్ అహ్మద్ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలి





- **వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలి**
- **వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి**
- **ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నవి**
- **సిజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి**
- **డా.పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, హైదరాబాద్.**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ శనివారం రోజున బార్కస్ , బాలాగంజ్ , ఉప్పుగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా DM&HO గారు హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని బస్తి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటు వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో డా. లక్ష్మణ్ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ బార్కాస్ క్లస్టర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మరియు సిబ్బంది హాజరైనారు.



# 1000 రోజుల ప్రజా పాలనకు విజయోత్సవం



- సంక్షేమం–అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- మహబూబాబాద్ మున్సిపాలిటీలో బైక్ ర్యాలీ నిర్వహించిన డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్

**మహబూబాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్‌లో విజయోత్సవ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఉమా మురళి నాయక్ అధ్యక్షత వహించారు. బైక్ ర్యాలీ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.అలాగే రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, విద్య, వైద్యం, సాగునీరు తదితర రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.1000 రోజుల పాలనలో తెలంగాణ ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ విజయోత్సవ బైక్ ర్యాలీ ముఖ్య



ఉద్దేశమని ఉమా మురళి నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజక వర్గంలోని కేసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మీ గౌడ్ ,గూడూరు మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నాయక్ ,మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్, నెలకుదురు మండల పార్టీ అధ్యక్షులు ఎడల్ల యాదవ రెడ్డి, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పర్యటన ను అడ్డుకుంటారనే భయంతో బిజెపి నాయకులని ముందస్తు అరెస్టు చేసిన పోలీస్ లు

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 05:**

నకిరేకల్ పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ను బిజెపి నాయకులు అడ్డుకుంటారనే భయంతోనే ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని బిజెపి కార్మిక విభాగం లేబర్ సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్ తీవ్రంగా మండిపడింది.ఫీజు రీయింబర్స్మెంట్. స్కాలర్ షిప్ బకాయిల కోసం విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతున్న బిజెపి గొంతను పోలీసుల చేత అరెస్టు లతో నొక్కెయాలని చూసై అది ప్రభుత్వ భ్రమ మాత్రమేనని ప్రశ్నించే బిజెపి నాయకులను అరెస్టు చేయడం చేతకానితనానికి నిదర్శనం అన్నారు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య మాట్లాడుతూ బిజెపి నాయకులను ఎన్ని నిర్బంధాలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని వారు పేర్కొన్నారు. అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరనీ అణచివేత పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని అన్నారు అరెస్ట్ అయిన వారిలో బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి నీరుడు రాజ్యలక్ష్మి.బిజెపి సీనియర్ నాయకులు బొల్లురి



రమేష్.దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నీరుడు రాజారాం.దళిత మోర్చా మండల నాయకులు పెర్లుమాండ్లు శ్రీ రామ్.బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు.బొజ్జ రాములు పాల్గొన్నారు.

# అపర ధన్వంతరి డాక్టర్ రాంప్రసాద్

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 05:**

వైద్య సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన డాక్టర్ శిథిలమెట్ల రాంప్రసాద్ అపర ధన్వంతరి గా పేరుగాంచిన ధన్యజీవి అని చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. లింగారెడ్డిగూడెంలోని శుభం వేడుకల మందిరంలో శనివారం నిర్వహించిన దివంగత వైద్యుడు డాక్టర్ రాంప్రసాద్ ప్రథమ వర్ధంతి సభలో ఆమె ప్రసంగించారు. డాక్టర్ రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యుడిగా ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందించి ఈ ప్రాంతంలో గొప్ప పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. రోగులను ఆప్యాయంగా పలకరించే వారిని అతని హస్తవాసి ఎంతో గొప్పదని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో అతని కుమారుడు జయంత్ కుమార్తె స్నేహాలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. డాక్టర్ రాంప్రసాద్



కుటుంబానికి ప్రజల అండదండలు ఉంటాయని భార్య జ్యోతి కి భరోసా ఇచ్చారు. పీపుల్పహాడ్ సర్పంచి, స్థానిక వైద్యులు, పట్టణ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

- TGEJAC హైదరాబాద్ సిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో సన్నాహక సభలు – చైర్మన్ కట్కూరి శ్రీకాంత్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5, :**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న “చలో హైదరాబాద్ – మహా ధర్నా” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని TGEJAC రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.ఈ పిలుపు మేరకు TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సన్నాహక సభలు నిర్వహించారు. ముఖ్యంగా:

1. ప్రభుత్వ పుస్తక ముద్రణ శాఖ
2. టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖ
3. కాలేజియేట్ ఎడ్యుకేషన్ శాఖ
4. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ

ఈ శాఖల్లో నిర్వహించిన సన్నాహక సభల్లో ఉద్యోగులకు చలో హైదరాబాద్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసేలా కార్యోన్ముఖులను చేశారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఐక్యత, సంఘటిత పోరాటంతోనే న్యాయమైన డిమాండ్లను సాధించుకోగలమని తెలిపారు.ఈ సందర్భంగా పంతులు హరికృష్ణ, నాగిరెడ్డి, చందు, ప్రవీణ్, స్వామి, ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ, TGEJAC రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్



నాయకత్వంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కన్వీనర్ కృష్ణ యాదవ్, ఫైనాన్స్ సెక్రటరీ హరికృష్ణ పంతులు, ఫైనాన్స్ సెక్రటరీ కుర్రాడి శ్రీను ఆధ్వర్యంలో కృష్ణస్వామి, దీపక్, ప్రవీణ్, స్వస్తిత, రఘు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.అనంతరం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన “ఉద్యోగ పోరుబాట” గీతాన్ని ఆలకించి ఉద్యోగులు ఉత్తేజం పొందారు.

# దండుమైలారం జిల్లా పరిషత్ పాఠశాలలో జిహెచ్ఎం గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- ఉపాధ్యాయులకు శాలువలతో ఘనసన్మానం

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 05:**

ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగామన భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతి ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణగారి జన్మదినం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం జిల్లా పరిషత్ పాఠశాలలో జిహెచ్ఎం గో వర్ధన్ సార్ ఆధ్వర్యంలో టీచర్లతో పాటు సిబ్బందిని మొత్తం 20 మంది టీచర్లను శా లువలతో సన్మానించి బహు మ తులు , మెమోంటోస్ తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# తన చిన్ననాటి గురువును ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సామెల్

**మోత్కూరు, సెప్టెంబర్05,వెలుతురు :**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తన గురువు కల్వల ప్రకాష్‌రాయుడిని మోత్కూరు లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. గురువుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే, అనంతరం ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. తన విద్యాభ్యాస కాలంలో ప్రకాష్‌రాయుడు సార్ అందించిన విద్యాబోధన, మార్గదర్శకత్వం తనపై ఎంతో ప్రభావం చూపాయని తెలిపారు. తాను ప్రస్తుత స్థాయికి చేరుకోవడంలో గురువుల ప్రోత్సాహం, ఆశీస్సులు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తించి గౌరవించాలని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువును కలసి సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రకాష్‌రాయుడు మాట్లాడుతూ, తన శిష్యుడు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించడం సంతోషంగా ఉందని తెలిపారు. గురువులను గౌరవించే సంప్రదాయం కొనసాగాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాచకొండ బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండ గొని రామచంద్ర గౌడ్, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి, బదనాగార్జున్ రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, విజయ భాస్కర్ రెడ్డి, గడ్డం సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**మోత్కూర్, సెప్టెంబర్05,వెలుతురు :**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూర్ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. మోత్కూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇ. రాంప్రసాద్, పాటిమట్ల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దర్శనం వెంకన్న ఈ అవార్డులను అందుకున్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పురస్కార ప్రదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా రాంప్రసాద్, దర్శనం వెంకన్న అవార్డులు స్వీకరించారు. విద్యార్థులకు అందిస్తున్న సేవలు, విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాలు లభించాయి. అవార్డు గ్రహీతలను ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు, మిర్యాల దామోదర్, డి. వెంకటయ్య, టి.అంజయ్య, లింగయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, రవికుమార్, ఉప్పలయ్య, గాదె వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదయ్య తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, అదనపు కలెక్టర్





భాస్కరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్పంచులకు అవమానం..



- ప్రోటోకాల్ విస్మరణపై తీవ్ర నిరసన!

**మానకొండూరు వెలుతురు సెప్టెంబర్ 05:**

మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సర్పంచులకు తీవ్ర అవమానం ఎదురైంది. ఇందిరమ్మ ఇళ్ల ప్రెసిడెంట్లు, కమిటీల ఎంపిక నిమిత్తం సమావేశానికి ఆహ్వానించినప్పటికీ, అక్కడ ఎలాంటి ప్రోటోకాల్ పాటించకపోగా.. కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా కేటాయించకపోవడంపై సర్పంచులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రెసిడెంట్లను ప్రకటిస్తామని చెప్పి సర్పంచులను క్యాంపు కార్యాలయానికి రమ్మని అధికారులు, నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ పిలుపు మేరకు తిమ్మాపూర్, గునుకుల కొండాపూర్, మాదాపూర్ తదితర గ్రామాల సర్పంచులు అక్కడికి చేరుకున్నారు. అయితే, అక్కడ వారికి కనీస మర్యాద దక్కలేదు. ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులైన తమను ఆహ్వానించి, కనీసం కూర్చోవడానికి ఒక కుర్చీ కూడా వేయకపోవడం పట్ల సర్పంచులు తీవ్రంగా నారాజ్ అయ్యారు.ఈ సమావేశ వేదికపై ఇందిరమ్మ లబ్ధిదారుల కంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులే అధిక సంఖ్యలో ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఎమ్మార్వో, ఎంపీడీవో వంటి అధికార యంత్రాంగం కూడా సర్పంచుల పట్ల కనీస గౌరవప్రదంగా ప్రవర్తించకపోవడం, ఎమ్మెల్యే సైతం వారిని పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు అధికారిక కార్యాలయాల్లోనే ఈ రకమైన భంగపాటు ఎదురుకావడం పట్ల సర్పంచులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



- ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 05 :**

సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని




శ్రీనివాస డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యపై దృష్టి సారించాలని కోరారు.భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలంటే కష్టపడి చదవడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ వారి సూచనలను పాటించాలని సూచించారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లను అవసరానికి మించి ఉపయోగించకుండా చదువుపై ఏకాగ్రత పెట్టాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ తెలంగాణ జలకష్టాలకు ఎస్ఎల్‌బీసీ సొరంగమే శాశ్వత పరిష్కారం

- ఫ్లోరైడ్ పీడిత ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ జలసంజీవని
- ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేస్తాం
- జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నాం
- దిండి ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రూ.1,800 కోట్లు మంజూరు చేశారు
- దిండి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి పూర్తిచేస్తాం
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతోపాటు పెండింగ్ కాలువ పనులన్నీ పూర్తి చేస్తాం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కల్పిస్తాం
- మూసీ ఆయకట్టుకు అవసరమైన సాగునీటిని సమృద్ధిగా విడుదల చేస్తాం
- ప్రతి సాగునీటి ప్రాజెక్టు ఫలితం రైతుల పొలాలకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్నాం
- అర్హులైన పేదలకు పెద్దఎత్తున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం
- అభివృద్ధి సంక్షేమంతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం
- ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు ఎప్పటికీ కంచుకోటగా నిలుస్తుంది
- రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

**నకిరేకల్, వెలుతురు సెప్టెంబర్ 5:**

దశాబ్దాలుగా దక్షిణ తెలంగాణను వెంటాడుతున్న సాగు, తాగునీటి సమస్యలకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ—ఎస్ఎల్‌బీసీ సొరంగం శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా తరతరాలుగా ఫ్లోరైడ్ మహమ్మారి కోరల్లో చిక్కుకుని విలవిల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఈ సొరంగం జల సంజీవనిగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.నకిరేకల్‌లో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రారంభించిన అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రసంగించారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేయాలన్నది ఉమ్మడి నల్లగొండ ప్రజల చిరకాల ఆకాంక్ష అని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్ని అవరోధాలు, ఎన్ని సాంకేతిక సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు."ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమించి, జూన్ 2028 నాటికి సొరంగం పనులను పూర్తి చేస్తాం" అని మంత్రి ప్రకటించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే దక్షిణ తెలంగాణ జలచరిత్రలో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమవుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సాగునీటి కొరతకు పరిష్కారం లభించడంతోపాటు ఫ్లోరైడ్ విషాదాన్ని అనుభవించిన నల్లగొండ ప్రాంతానికి సురక్షితమైన జలభవిష్యత్తు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కేవలం ఒక సొరంగ నిర్మాణం మాత్రమే కాదని, లక్షలాది ప్రజల చిరకాల స్వప్నానికి సాకార రూపమని అభివర్ణించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందని మంత్రి తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పలుమార్లు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిండి ప్రాజెక్టు కోసం రూ.1,800 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని, ఇకపై మరింత వేగవంతం చేసి ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు.బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతోపాటు ఈ ప్రాంతంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాధనంతో చేపట్టిన ప్రతి ప్రాజెక్టు ఫలితం రైతుల పొలాలకు చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఏళ్లుగా అసంపూర్తిగా




మిగిలిన సాగునీటి వ్యవస్థను సమగ్రంగా పూర్తిచేసి, ప్రతి ఎకరానికీ నీరందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మూసీ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు అవసరమైన మేరకు సాగునీరు విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మూసీ ఆయకట్టుకు సంపూర్ణ సాగునీటి భరోసా కల్పిస్తామని, నీటి విడుదలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని స్పష్టం చేశారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం, దిండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునీటి పథకాలు, కాలువలన్నింటినీ పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి పునరుద్ఘాటించారు. సాగునీటి సౌభాగ్యంతో ఉమ్మడి నల్లగొండ నేలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్య మన్నారు.పౌర సరఫరాల శాఖకు సంబంధించి మాట్లాడు తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి కొత్త రేషన్‌కార్డులు జారీ కాలేదని, ప్రజలకు దొడ్డు బియ్యమే సరఫరా చేశారని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలకు పెద్ద ఎత్తున కొత్త రేషన్‌కార్డులు జారీ చేశామని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబా నికీ ఆహార భద్రత కల్పించేలా చర్యలు చేపట్టామని వివరించారు.సభకు వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞత లు తెలిపారు. కార్యకర్తల కష్టం, చెమట, త్యాగాల ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎప్పటికీ కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలు స్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి, సంక్షేమం, పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టుల పూర్తితో నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యున్నతమైనది: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉంది
- హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 05:**

ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యున్నతమైనదని, విద్యార్థులను జ్ఞానవంతులుగా, క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,తో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" అని గురువును దైవ సమానంగా భావిస్తామని అన్నారు. సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు, రాజకీయ నాయకులు తదితర రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విజ్ఞానం, క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలను అందిస్తూ వారిని భవిష్యత్ బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధికంగా చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను మేయర్ అభినందించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, బోర్‌వెల్స్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులకు సంబంధి చి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పేద విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత**

కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగిందని మేయర్ గుర్తుచేశారు.పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు రాబోయే రోజుల్లో కూడా పలు కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.



విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి మేయర్ కొలగాని శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,డీఈఓ చైతన్య జైనీ,అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి,డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య,సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, దాస శ్రీనివాస్, మహేందర్, ఉమారాణి వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్" కార్యక్రమం

**వెలుతురు మేడ్చల్—మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 05:**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మేడ్చల్—మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్కా ర్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాలల అధికారులు తన సిబ్బందితో కలిసి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మన్ రవి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి వినోద్, అదనపు ప్రధాన కార్యదర్శి వై. రామేశ్వర్ గౌడ్, కో—చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు చ. ఆనంద్ రెడ్డి, విఠల్, మదన్ రెడ్డి, రాజు, అలాగే పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి చ. ఆనంద్ రెడ్డి, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి విఠల్ పాల్గొన్నారు.



**అదేవిధంగా టీఎన్‌జీవోస్ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో**

మేడ్చల్—మల్కాజిగిరి జిల్లా వైద్య అధికారి డా ఆనంద కార్యాలయములో పోస్టర్ ను అధికారిచేత ఆవిష్కరించారు. కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, మహిళా సంయుక్త కార్యదర్శి కె. అశ్విని, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, కార్యదర్శి ఎల్. అక్షయ్ కుమార్తో పాటు నాగరాజ్ అబ్రహాం ఉమాకాంత్, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందనగర్‌లో సన్నిధి ఆర్కిటెక్చర్ నూతన కార్యాలయం ప్రారంభం..

**కూకట్ పల్లి సెప్టెంబర్ 5 వెలుతురు:**

వివేకానందనగర్‌లో సన్నిధి ఆర్కిటెక్చర్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై శనివారం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, నిర్మాణ రంగంలో నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని ఆకాంక్షించారు. నూతన కార్యాలయం మరింత అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ




కార్పొరేటర్లు మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు సన్నిధి ఆర్కిటెక్చర్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- అపోలో యశోదలను తలదన్నేలా ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రి రూపాయి ఖర్చులేకుండా వైద్య పరీక్షలు చికిత్స మందుల పంపిణీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 05:**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ శ్మశానంలాంటి ప్రభుత్వాస్పత్రి, దరిద్రపు పాలకుల కారణంగానే ఇబ్రహీంపట్నంలో ఎనిమిది మం ది బాలింతలు ఒకేరోజు ప్రాణాలు కోల్పోవల్సివచ్చిందని మండిపడ్డారు ఆఘోరాన్ని నిరసిస్తూ తాను ఇబ్రహీంపట్నం నడిరోడ్డుపై కూర్చుని ఇక్కడి ప్రజలకు మాటిచ్చాననిఆ మాటప్రకారం శిథి లమైన భవనాన్ని కూల్చివేసి కార్పొరేట్ హంగులతో ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు శనివారం ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు ఈసందర్భంగా అధి కారులు వైద్యులతో మాట్లాడిన ఆయన పనుల పురోగతి సౌకర్యాల గురించి దిశానిర్దేశంచేశారు ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ డిప్యూటేషన్‌పై వైద్యులంతా తిరిగి వచ్చాక పరిస్థితుల మార్పుగు రించి అడిగి తెలుసుకున్నారు గతంలో రోజుకు యాభై మంది వరకు వచ్చేవారని ప్రస్తుతం 500 మంది వరకు ప్రజలు ఆస్పత్రికి వస్తున్నట్లు వైద్యులు వివరించారు తాత్కాలిక భవనంలో పరిస్థి తులను తెలుసుకున్న ఆయన వీలైనంత త్వరగా ఆస్పత్రి పూర్తయ్యేలా దృష్టి సారిస్తామని చెప్పారు నిత్యం వందలాది మంది



ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తూ రోజుకు రూ20 లక్ష ల వరకు ఖర్చు చేస్తున్నట్లు అంచనా వేసిన ఎమ్మెల్యే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పరీక్ష ల నుంచి చికిత్స మందులు అందిం చేలా ప్రభుత్వాస్పత్రిని నిర్మిస్తున్న ట్లు చెప్పారు కాస్తఆలస్య మైనా అద్భుతమైన రీతిలో యశోద అపోలో తరహాలో సౌకర్యాలు కల్పించాలనేదే తనలక్ష్యమ న్నారు అప్పటి వరకు ఇబ్బందులు తలెత్తకుండా సచివాలయంలో సమీక్ష జరిపి డిప్యూటేషన్‌వె ళ్లిన వారందరినీ వెనక్కి రప్పించినట్లు మల్‌రెడ్డి తెలిపారు వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి పేదప్రజ లందరికీ నాణ్యమైన వైద్యసేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారుమరో యాభై మంది డాక్టర్లను తీసుకురావటానికి సిద్ధమన్న ఆయన సుస్తీ చేసినవారం దరూ నేరుగా సర్కార్ దవాఖానాకు వెళ్లే పరిస్థితి రావాలన్నారు అక్టోపస్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తికావాలని ఆదేశాలుఇబ్రహీంపట్నం చౌరస్తా నుంచి ఆక్టోపస్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారె డ్డి ఆదేశించారుఈ మేరకు అధికారులతో మాట్లాడిన ఆయన పనుల జాప్యానికి గల కారణాల ను ఆరాతీశారు ఇబ్రహీంపట్నంలో తలెత్తుతున్న ఇబ్బందుల దృష్ట్యా పనుల్లో వేగం పెంచాలని చెప్పారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి గడ్డి న్నరం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఉప్పరగూడ వ్యవసాయ సహ కార సంఘం చైర్మన్ ఏదుళ్ళ పాండు రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాచర్ల వెంకటే శ్వర్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదిత రులు పాల్గొన్నారు

# గట్లనర్సింగాపూర్ - కొత్తకొండ రహదారిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.50 కోట్ల పరిపాలనా అనుమతి

- హైలెవెల్ బ్రిడ్జి మంజూరు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ జిల్లా, వెలుతురు సెప్టెంబర్ 05:**

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ గట్లనర్సింగాపూర్ – కొత్తకొండ రహదారిపై KM 0/0-2 వద్ద హై లెవల్ బ్రిడ్జి (HLB) నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. MDR ప్లాన్ 2026-27 కింద అదనపు బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం G.O.Rt.No.468, తేదీ 05.09.2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. గట్లనర్సింగాపూర్ – కొత్తకొండ మార్గంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి రాకపోకలకు ఇబ్బందులు తగ్గి, ప్రయాణ సౌకర్యం మెరుగు పడనుంది.మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో హైలెవెల్ బ్రిడ్జి మంజూరు కావడంతో గట్ల నర్సిం గాపూర్ కొత్తకొండ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్కి ధన్యవాదాలు తెలిపారు.



# 22A భూదోపిడీపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మహా దీక్ష!

**అనుమతుల నిరాకరణపై ఎద్దేవా**

దీక్ష కోసం రెండు రోజుల అనుమతి కోరితే ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి, చివరికి కోర్టు ద్వారా పర్మిషన్ తెచ్చుకోవాల్సి వచ్చిందని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్య ఉందని తమకు ఒక్క రోజే అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, మరుసటి రోజే కాంగ్రెస్ పార్టీ నేతలను ధర్నా చౌక్‌లో టెంట్లు వేయనిచ్చిందని విమర్శించారు. అధికార మంత్రులే ధర్నాలు చేయడం, ఇందిరా పార్క్ వద్ద పిక్నిక్‌లు, దావత్‌లు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని నెలకొన్నప్పటికీ, 1000 రోజుల సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని నిలదీశారు.

**22A పేరుతో భారీ భూదందా.. 'రేవంత్-రాహుల్ ట్యాక్స్'**

రెండు రోజుల క్రితం ధరణి అబద్ధాలను వెలికితీస్తామన్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక 'భూ భారతి' పేరు మార్చారే తప్ప దోపిడీని ఆపలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కోటి ఎకరాలను 22A జాబితాలో పెట్టి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ భూములు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ లేఅవుట్లను సైతం 22A లో పెట్టి, రాత్రికి రాత్రి తొలగిస్తున్నారని.. భూమిని బయటకు తీయాలంటే 50-50 అంటూ బాధితులు చెబుతున్నారని తెలిపారు. ఇది రేవంత్ రెడ్డి ట్యాక్సా లేక రేవంత్-రాహుల్ ట్యాక్సా అని ప్రశ్నించారు. మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వేలాది ఎకరాలను 22A లో పెట్టి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రెవెన్యూ మంత్రి పొంగులేటిపై తీవ్ర ఆరోపణలు**

కుటుంబ సంస్థల పేరిట వేల కోట్ల రూపాయల భూముల బదలాయింపుపై తాను ఆధారాలతో అసెంబ్లీ మీడియా పాయింట్‌కు వస్తే, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పారిపోయారని ఆరోపించారు. పొంగులేటిది క్విడ్ ప్రో కో, కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్ కాదా అని నిలదీసిన ఆయన, మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300A కల్పించిన 'రైట్ టు ప్రాపర్టీ' (ఆస్తి హక్కు) కాస్తా కాంగ్రెస్ పాలనలో 'రేట్ ఆఫ్ ప్రాపర్టీ'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

**బీఆర్ఎస్ స్కామ్‌లపై జగన్నాటకం**

ధరణి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, విద్యుత్ కొనుగోళ్లు, ఫోన్ ట్యాపింగ్ వంటి కుంభకోణాలపై విచారణ జరిపించి డబ్బులు కక్కిస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు బీఆర్ఎస్తో కలిసి జగన్నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం 3 బ్యారేజీలు, 7 వేల కోట్లకు పరిమితం చేసి, లక్ష కోట్ల అవినీతిని టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ నుంచి తొలగించి కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు.

**ప్రధాన డిమాండ్లు మరియు దీక్ష విరమణ**

22A లో పెట్టిన భూములపై తక్షణమే ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలి. అధికారుల లాగిన్ల ద్వారా జరిగిన మార్పులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. కాళేశ్వరం, ధరణి తదితర కుంభకోణాలపై సమగ్ర విచారణ కోసం తక్షణమే సీబీఐకి లేఖ రాయాలి.ఈ మహాదీక్ష అనంతరం 22A సమస్యతో నష్టపోయిన ఒక బాధిత రైతు చేతుల మీదుగా నిమ్మరసం తాగి మహేశ్వర్ రెడ్డి తన దీక్షను విరమించారు. బాధితులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, 22A భూమాఫియాకు వ్యతిరేకంగా పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీ ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇంచార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.మహా ధర్నా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా వ్యవహరించకుండా అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

**వెయ్యి రోజులుగా జీతం తీసుకుంటూ ప్రజా సమస్యలను పట్టించుకోరా?**

వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా జీతం తీసుకుంటూ అసెంబ్లీకి హాజరు కాకుండా, తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా, ప్రతిపక్ష పాత్రను నిర్వర్తించకుండా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రజాప్రతినిధి తన బాధ్యతలను నిర్వర్తించనప్పుడు ఎమ్మెల్యే పదవిలో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు.కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

**ప్రజా పాలనలో క్షేత్రస్థాయిలో సంక్షేమ ఫలాలు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని, పదేళ్లలో 100 ఏళ్ల విధ్వంసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాల ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**భారీగా తరలిరావాలి**

ఆదివారం జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని మంత్రులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చేలా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు సమన్వయం చేయాలని ఆదేశించారు.NSUI, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని సూచించారు.

**ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశం**

మహా ధర్నా బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సమావేశమై ఏర్పాట్లను పరిశీలించాలని మంత్రులు ఆదేశించారు.అలాగే రేపటి మహా ధర్నాకు సంబంధించి డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, NSUI, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్లను సమన్వయం చేసుకుంటూ మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు గారు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్, రంగారెడ్డి, ఖైరతాబాద్, సికింద్రాబాద్ తదితర డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి అజహరుద్దీన్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 5:**

మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాలు, సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగంగ చర్యలు తీసుకోవాలని మైనారిటీల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ గారు అధికారులను ఆదేశించారు.శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థల చైర్మన్లు, శాఖాధిపతులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తగిన గుర్తింపు, ప్రచారం లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. తమ పరిధిలోని సమస్యలను జాబితా రూపొందించుకుని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు.తాను తన వద్దకు వచ్చే ఫైళ్లను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరిస్తున్నానని అజహరుద్దీన్ గారు తెలిపారు. అదే విధంగా అధికారులు కూడా తమ పనుల్లో వేగం పెంచాలని, 'సంక్షేమం' అనే పదానికి నిజమైన అర్థం వచ్చేలా పని చేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ, షాహీ మసీదు, TGMREIS, ఖాజీలకు సంబంధించిన అంశాలతో పాటు మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని ఇతర సంస్థలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు.ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, IAS, కార్యదర్శి బి. షఫీఉల్లా, IFS, TGMREIS అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, హజ్ కమిటీ చైర్మన్ గులాం అఫ్జల్ బియాబానీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కోత్వాల్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితర అధికారులు హాజరయ్యారు.మైనారిటీ సంక్షేమ సంస్థల చైర్మన్లు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వానికి విమర్శలకు తావులేకుండా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి




సూచించారు.ఈ సందర్భంగా ఫహీమ్ ఖురేషీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వ పనితీరుపై ప్రతిపక్షాలు విమర్శించేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పనితీరును వివరించే సమాచారంతో వక్ఫ్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, శ్మశానవాటికలు, సమాధుల స్థలాలకు సంబంధించిన వివాదాస్పద అంశాలు సహా పలు సమస్యలను కలెక్టర్ల సమావేశం అజెండాలో చేర్చాలని సూచించారు. తద్వారా ఇటువంటి సమస్యలను సకాలంలో పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా పలు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థలు సజావుగా పనిచేసేందుకు వాటిని పరిష్కరించాలని కోరారు.తన శాఖ పరిధిలోని విభాగాల పనితీరుకు ఎలాంటి పరిపాలనా అవరోధాలు ఎదురుకాకుండా చూస్తానని మంత్రి అజహరుద్దీన్ హామీ ఇచ్చారు.

# రూ.18,250 కోట్ల ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ప్రణాళిక

రూ.18,250 కోట్ల అంచనా విలువతో చేపట్టనున్న వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని, ధాన్యం విక్రయించిన అనంతరం నగదు చెల్లింపుల్లోనూ ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అదనపు కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం మట్టి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం రోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్-2026-27లో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,283 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వీటిలో 3,180 ఐకేపీ కేంద్రాలు, 4,372 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, మరో 731 ఇతర కొనుగోలు కేంద్రాలు ఉంటాయని వివరించారు. అక్టోబర్ 15 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్టోబర్ 1 నాటికే అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 కనీస మద్దతు ధరగా నిర్ణయించిందని తెలిపారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రాధాన్య సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు చెప్పారు.బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ-సోనా, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాలకు ఈ బోనస్ వర్తిస్తుందని వెల్లడించారు. ఈ ఏడు రకాలను ఏకపక్షంగా ఎంపిక చేయలేదని, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన అనంతరమే మెరుగైన ధర లభించే అవకాశమున్న రకాలను గుర్తించామని వివరించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినా, బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్నా రైతుకు గిట్టుబాటు ధర లభించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ బియ్యానికి దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ స్థాయిలోనూ స్థిరమైన ఎగుమతి మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొన్ని సందర్భాల్లో కొనుగోలు ధర కంటే తక్కువకు విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ బియ్యం ఎగుమతులను ప్రోత్సహించి, అంతర్జాతీయ మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్‌ను సృష్టించగలిగితే రాష్ట్ర రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు ధరల వ్యత్యాసం కారణంగా ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పంటల సాగు విధానంలో వస్తున్న సానుకూల మార్పులను మంత్రి ప్రస్తావించారు. సాధారణంగా వానాకాలం సాగు వర్షాలపై ఆధారపడి ఉండగా, యాసంగి వేసవి పంట కావడంతో గతంలో వానాకాలంతో పోలిస్తే యాసంగి ధాన్యం దిగుబడి తక్కువగా ఉండేదన్నారు. ప్రస్తుతం యాసంగి ధాన్యం ఉత్పత్తి వానాకాలం స్థాయికి చేరుకోవడమే కాకుండా, కొన్ని సందర్భాల్లో దానిని అధిగమించడం తెలంగాణ వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న సానుకూల పరిణామమని పేర్కొన్నారు.ప్రస్తుత వానాకాలంలో 57.70 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 45 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 20 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 65 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.నవంబర్, డిసెంబర్ నెలల్లో ధాన్యం రాక గరిష్ఠ స్థాయికి చేరుతుందని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 24.72 లక్షల మెట్రిక్ టన్నులు, డిసెంబర్‌లో 25.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగానే గోదాములు, గన్నీ సంచులు, రవాణా వాహనాలు, హమాలీలు, తూకం మరియు నాణ్యత నిర్ధారణ పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.రవాణా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రి, టెండర్లలో పాల్గొనే రవాణా కాంట్రాక్టర్లకు అవసరమైన సంఖ్యలో లారీలు సొంతంగా ఉన్నాయా లేదా వాటిని సమకూర్చుకునే విశ్వసనీయ ఏర్పాట్లు ఉన్నాయా అనే విషయాన్ని ముందుగానే నిర్ధారించాలని సూచించారు. రవాణా లోపాల కారణంగా కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు నిలిచిపోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వవద్దని స్పష్టం చేశారు.ఈ సీజన్‌కు మొత్తం 16.25 కోట్ల గన్నీ సంచులు అవసరమవుతాయని, ప్రస్తుతం 3.50 కోట్ల సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ''ధాన్యం కొనుగోలు యంత్రాంగం అంతా రైతు ప్రయోజనాల పరిరక్షణే పరమావధిగా పనిచేయాలి. కొనుగోలు కేంద్రాలను నిరంతరం తనిఖీ చేయాలి. రైతుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలిస్తూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలి'' అని మంత్రి స్పష్టం చేశారు.''రూ.18,250 కోట్ల విలువైన 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ప్రతి స్థాయిలోనూ సూక్ష్మ ప్రణాళిక అవసరం. రైతుకు సరైన ధర లభించాలి. ఈ సమీక్షా సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, శ్యామ్ ప్రసాద్, అదనపు సంచాలకుడు రోహిత్ సింగ్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తాం

- మట్టిలోని మాణిక్యాలను గుర్తించి ఉన్నత శిఖరాలకు చేర్చాలి
- విద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత.
- విద్యతోనే సమాజంలో గుర్తింపు.
- గుణాత్మక విద్యను అందించుటలో ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలి.
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్.
- ప్రభుత్వ సదుపాయాలు ఉపాధ్యాయుల బోధన.. విద్యార్థుల ప్రతిభతోనే అభివృద్ధి.



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 05:**

ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించడం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని స్టాన్లీ గర్ల్స్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మరియు హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి మరియు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో, జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 113 మంది ఉపాధ్యాయులు 'ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల'తో సత్కరించి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. " మాతృ దేవోభవ, పితృ దేవోభవ" ఆచార్యదేవోభవ అని తల్లిదండ్రులతో సమానంగా గౌరవించబడే పవిత్రమైన వృత్తిలో ఉపాధ్యాయులు ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, వారిని డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, అధికారులు, న్యాయవాదులు, జర్నలిస్టులు తదితర రంగాల్లో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. హైదరాబాద్‌లో విద్యా మౌలిక సదుపాయాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించామని, 119 నియోజకవర్గాల్లో ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు సుమారు రూ.200 కోట్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జ్యోతిబా పూలే పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు డే స్కాలర్ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం తోపాటు ప్రతిభావంతులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకు ఉన్నదని మంత్రి అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగినవారు ప్రభుత్వ పాఠశాలల నుంచే వచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా పాఠశాలల్లో విద్యా వాతావరణాన్ని మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థుల్లోని నవీన ఆలోచనలు, మట్టిలో దాగిన మాణిక్యాలను వెలికితీసి సరైన బోధన, మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో వారిని సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని చెప్పారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమ సామర్థ్యాన్ని విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి వినియోగించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించి పనిచేయాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. చిన్న వయసులోనే కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని అట్టి అంశాలను నివారించే బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, భద్రత, పరస్పర గౌరవానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యారంగంలో దూరదృష్టితో చేసిన పెట్టుబడులు తరతరాల భవిష్యత్తును నిర్మిస్తాయని మంత్రి అన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ భవిష్యత్ అవసరాలను ముందుగానే ఊహించి ఐఐటీలు, ఐఐఎంలు వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలకు పునాది వేశారని గుర్తుచేశారు. ఆ దూరదృష్టితో ఏర్పాటైన విద్యాసంస్థల్లో చదివిన భారతీయులు నేడు ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారని చెప్పారు. అదే విధంగా భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య, మెరుగైన అవకాశాలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తోందన్నారు.తనకు అ ఆలు నేర్పిన గురువుల నుంచి ఉన్నత విద్య వరకు బోధించిన ఉపాధ్యాయులందరికీ మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి బోధన, మార్గదర్శకత్వం వల్లే తాను న్యాయశాస్త్రంలో పట్టభద్రుడిగా, ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ చదవగలిగానని గుర్తుచేశారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, అవకాశాలు కల్పించడం, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన, మార్గదర్శకత్వం అందించడం, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను స్వీకరించి ఉన్నతంగా ఎదగడం సమన్వయంతో సాగినప్పుడే భవిష్యత్ తెలంగాణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ దినోత్సవం కేవలం వేడుక కాదని, ఉపాధ్యాయులు–విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసే భావోద్వేగ దినమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ఉపాధ్యాయుడి ప్రభావం తప్పక ఉంటుందని, కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా విద్యార్థుల్లో విశాలమైన ఆలోచనా విధానాన్ని, సరైన దృక్పథాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యా సంస్థల సమగ్ర పురోగతికి ఉపాధ్యాయులే వెన్నెముక అని పేర్కొంటూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యారంగానికి అత్యున్న త ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి లో ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పదో ఫలితాలు మెరుగయ్యాయని, ఎఫ్ఎల్ఎన్‌పై ఉపాధ్యాయుల కు శిక్షణ, 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమా లు, హైస్కూల్, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక, రెమిడియల్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధి స్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లతో సహా మొత్తం 113 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ స్కూల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాకాల సమావేశాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



- అధికారుల సమన్వయంతో అసెంబ్లీ, మండలి సమావేశాలు సజావుగా నిర్వహించాలి
- భద్రత, బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వేగంగా స్పందించి సమాచారాన్ని అందించాలి: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ఉభయ సభలకు ప్రభుత్వం పూర్తి సహకారం: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసన పరిషత్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సమావేశాల నిర్వహణ, సభ్యులకు కల్పించాల్సిన వసతులు, భద్రతా చర్యలపై ఉన్నతస్థాయి సన్నాహక సమావేశం శనివారం శాసన పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, కౌన్సిల్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, డీజీపీ సీవీ ఆనంద్, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) విజయ్ కుమార్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ, కౌన్సిల్ చీఫ్ మార్షల్స్ కర్ణాకర్, సంజీవ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

**ప్రశ్నలకు సత్వరమే సమాధానాలు అందించాలి: స్పీకర్**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, సోమవారం నుంచి ఉభయ సభల సమావేశాలు ప్రారంభం కానున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని సూచించారు. సభ్యులకు అందించే సమావేశాల మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందుబాటులో ఉంచాలని అన్నారు. సంబంధిత శాఖలపై చర్చ జరుగుతున్న సమయంలో ఆయా శాఖల అధికారులు సభలో అందుబా టులో ఉండి మంత్రులు, సభ్యులకు అవసరమైన సమాచా రా న్ని అందించాలని సూచించారు.సభ లోపల, బయట ప్ర శాంత వాతావరణం నెలకొనేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ పోలీసు శాఖ దేశ వ్యాప్తంగా సమర్థవంతమైనదిగా గుర్తింపు పొందిందని, ఈ సమావేశాలు కూడా విజయవంతంగా జరిగేలా పటిష్టమైన భద్రత, బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

**అధికారులు మరింత వేగంగా పనిచేయాలి: గుత్తా**

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు




సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గతంలో కంటే మరింత వేగంగా స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశాలు జరుగుతున్న సమయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రతి శాఖకు నోడల్ అధికారులను నియమించి సమన్వయాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఈసారి సమావేశాలు వాడివేడిగా జరిగే అవకాశం ఉన్నందున పోలీసు, ఇంటెలిజెన్స్ విభాగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ధర్నాలు, రాస్తారోకోలు వంటి కార్యక్రమాల కారణంగా సమావేశాలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఇంటెలిజెన్స్ అధికారులు కీలక సమాచారాన్ని సకాలంలో శాసనసభ అధికారులకు అందించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

**ఉభయ సభలకు ప్రభుత్వం పూర్తి సహకారం: శ్రీధర్ బాబు**

శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ ఇచ్చిన సూచనలను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను కనీసం ఒకరోజు ముందుగానే అందజేయాలని సూచించారు. ఉభయ సభల సమావేశాల సందర్భంగా ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి శాఖ తరపున ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలు ఒక ముఖ్యమైన వేదిక అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం తరపున పటిష్టమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

# బూత్‌ల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి




- కొత్త ఓటర్ల నమోదు, ఫారం–8 దరఖాస్తుల స్వీకరణపై ప్రచారం కరవు: మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

ఎన్నికల సంఘం సూచనల మేరకు కొత్త ఓటర్ల నమోదు, ఫారం–8 దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రతి పోలింగ్ బూత్‌లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) అందుబాటులో ఉండాల్సి ఉన్నప్పటికీ, ఈ విషయంపై ప్రజలకు తగినంతగా అవగాహన కల్పించలేదని హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం శనివారం, ఆదివారం సహా నిర్దేశిత రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ వద్ద బీఎల్‌ఓలు కూర్చొని కొత్త ఎన్‌రోల్‌మెంట్లు, ఫారం–8 దరఖాస్తులను పూర్తి చేయించి స్వీకరించాల్సి ఉందని తెలిపారు. అయితే, ఈ విషయాన్ని బీఎల్‌ఓలు గానీ, ఎన్నికల అధికారులు గానీ ప్రజలకు విస్తృతంగా తెలియజేయలేదని ఆమె పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మూడు కేంద్రాలను మహాలక్ష్మి రామన్ గౌడ్ సందర్శించారు. అక్కడి ప్రజలకు కొత్త ఓటర్ల నమోదు, ఫారం–8 దరఖాస్తుల ప్రక్రియపై అవగాహన కల్పించారు. సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో లేకపోవడంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయమై సంబంధిత ఈఆర్‌ఓ శంకర్‌తో కూడా ఆమె మాట్లాడారు. బీఎల్‌ఓలకు ఇప్పటికే పాఠశాలల వద్ద విధులపై సమాచారం ఇచ్చామని అధికారులు వివరించారు. అయితే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద బీఎల్‌ఓలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా మరోసారి వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఈఆర్‌ఓ హామీ ఇచ్చారని మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు.కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫారం–8 వంటి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి సమాచారం అందించడంతో పాటు బూత్‌ల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 5:**

రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2026'కు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆబిడ్స్‌లోని ఇండస్ట్రీస్ డైరెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సమ్మిట్ ఏర్పాట్లు, రోడ్‌షోలు, ఎంవోయూలు, లాజిస్టిక్స్, ప్రోటోకాల్, హాస్పిటాలిటీ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు.ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించి, కొత్త పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో గ్లోబల్ సమ్మిట్‌ను పూర్తి స్థాయిలో సద్విని యోగం చేసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2026'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణను పెట్టుబడులకు మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచే విధంగా పలు కొత్త పాలసీలను ఆవిష్కరించేందుకు చేస్తున్నట్లు వివరించారు.

**ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ బ్రాండ్‌కు ప్రచారం**

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసేలా దేశీయ, విదేశీ పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. సమ్మిట్ వేదికగా తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులపై పారిశ్రామికవేత్తలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

**ఎంవోయూల అమలుపై ప్రత్యేక దృష్టి**

గతంలో కుదిరిన, భవిష్యత్తులో సమ్మిట్ సందర్భంగా కుదిరే ఎంవోయూలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఎంవోయూపై ఎప్పటికప్పుడు పకడ్బందీగా ఫాలోఅప్ నిర్వహిస్తూ, పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలకు గ్లోబల్ సమ్మిట్‌లో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

**డెలిగేట్లకు అత్యుత్తమ సౌకర్యాలు**

విదేశీ ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు ఎ



లాంటి అసౌకర్యం కలగకుండా లాజిస్టిక్స్, ప్రోటోకాల్, హాస్పిటాలిటీ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. సమ్మిట్ ఏర్పాట్లలో శాఖల మధ్య సమన్వయం లోపించకుండా ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు, నిర్దిష్ట టైమ్‌లైన్లు కేటాయించినట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. సమ్మిట్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోగా అన్ని ఏర్పాట్లను చేసేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు హృదయపూర్వక శుభాకాంక్షలు

- ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో ముందడుగు – టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్

**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గత 1,000 రోజుల్లో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పరిపాలనలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.**

**యువతకు ఉద్యోగాలు – 70 వేల నియామకాలు**

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ఎంతో అభినందనీయమని కొప్పుల ప్రవీణ్ కుమార్ అన్నారు.ఒక్క DSC–2024లోనే 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం, Group–II, Group–III నియామక ప్రక్రియలను పూర్తి చేయడం ద్వారా యువతలో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని పెంచిందన్నారు.

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వం అభినందనీయమని తెలిపారు."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంటే, మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను ప్రజలకు చేరువ చేస్తోంది. ప్రభుత్వం–పార్టీ మధ్య సమన్వయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మరింత బలాన్ని అందిస్తోంది" అని కొప్పుల ప్రవీణ్ కుమార్ అన్నారు. "1,000 రోజులు పూర్తయ్యాయి.. కానీ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయాణం ఇక్కడితో ఆగదు. తెలంగాణను మరింత అభివృద్ధి చెందిన, సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తున్న తెలంగాణ ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కొప్పుల ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 1,000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పులప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వ 10 ప్రధాన విజయాలు

**1. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 70,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. మరిన్ని ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

**2. రైతు సంక్షేమానికి పెద్దపీట**

రైతు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాల రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలిచింది. రైతు కు టుంబాల్లో ఆర్థికభరోసా కల్పించేందుకు చర్యలు చేపట్టింది.

**3. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి, రాష్ట్రంలోని లక్షలాది మహిళలకు ప్రత్యక్ష ప్రయోజనం అందించింది.

**4. గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్**

అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యుత్ భారాన్ని తగ్గించింది.

**5. ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం**

సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి, పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది.

**6. విద్యా రంగంలో సంస్కరణలు**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టింది. DSC–2024 ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం యువతకు, విద్యా రంగానికి ప్రభుత్వం ఇచ్చిన



ప్రాధాన్యతకు నిదర్శనం.

**7. మహిళా స్వయం ఉపాధికి ప్రోత్సాహం**

మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, మహిళలకు స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించే కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

**8. ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం**

ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

**9. పారిశ్రామిక పెట్టుబడులు–ఉపాధి అవకాశాలు**

తెలంగాణలో కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

**10. ప్రజా పాలనలో పారదర్శకత–జవాబుదారీతనం**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ, తెలంగాణను సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి, పెట్టుబడుల రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు."ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ఇది అధికారాన్ని అనుభవించే ప్రభుత్వం కాదు.. ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం."రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉద్యోగాలు, పేదలకు ఇళ్లు, విద్య–వైద్య రంగాల అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతితో తెలంగాణను మరింత బలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజల ఆశయా లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.



కొప్పుల ప్రవీణ్ కుమార్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com